# 3

# క్రీస్తు, మోషే కంటె ఉన్నతమైనవాడు

## (3:1-19)

యూదులు ప్రవక్తలలోను (1:1) మరియు దేవదూతల ద్వారా పలుకబడిన ధర్మశాస్త్రములోను (2:2) అతిశయించుచుండిరి. వారికి ధర్మశాస్త్రమునిచ్చిన అతి గొప్ప వ్యక్తి – మోషే, వారికుండినాడని వారు నమ్మారు. మోషే తరువాత, వారి విశ్వాస విధానము ప్రకారం ప్రధాన యాజకుడు అతి ముఖ్యమైన అధికారియై యుండెను.

యూదులైన పరిశుద్ధులు యూదా మతములోనికి వెనుకకు వెళ్లకుండునట్లు వారిని కాపాడుట ఈ పత్రిక లక్ష్యమై యుండింది. యూదులు వారు నమ్మిన ప్రవక్తల విషయంలోగాని, ధర్మశాస్త్రం విషయంలోగాని, మోషే విషయంలోగాని ఇంత ఉన్నతమైన దృక్పథము కలిగియుండినందునుబట్టి, మోషే మరియు తొలి ప్రధాన యాజకుడైన అహరోను కంటే క్రీస్తే ఉన్నతమైనవాడని వారికి తెలియజెప్పడం రచయితకు ఎంతో ముఖ్యమైన విషయమయ్యింది. తత్ఫలితంగా, మోషే కంటే క్రీస్తే ఉన్నతమైనవాడని హెబ్రీయులకు 3:1–4:13 తెలియజెప్పుతున్నది.

### క్రీస్తు, అపొస్తలుడు మరియు ప్రధాన యాజకుడు (3:1–6)

**[1]ఇందువలన, పరలోకసంబంధమైన పిలుపులో పాలు పొందిన పరిశుద్ధ
సహోదరులారా, మనము ఒప్పుకొనిన దానికి అపొస్తలుడును ప్రధానయాజకుడునైన
యేసుమీద లక్ష్యముంచుండి. [2]దేవుని యిల్లంతటిలో మోషే నమ్మకముగా ఉండినట్టు,
ఈయనకూడ తన్ను నియమించిన వానికి నమ్మకముగా నుండెను. [3-4]ప్రతి యిల్లును
ఎవడైన ఒకనిచేత కట్టబడును; సమస్తమును కట్టినవాడు దేవుడే. ఇంటికంటె దానిని
కట్టిన వాడెక్కువ ఘనతపొందినట్టు, ఈయన మోషేకంటె ఎక్కువ మహిమకు అర్హుడుగా
ఎంచబడెను. [5]ముందు చెప్పబోవు సంగతులకు సాక్ష్యార్థముగా మోషే పరిచారకుడైయుండి
దేవుని యిల్లంతటిలో నమ్మకముగా ఉండెను. [6]అయితే క్రీస్తు కుమారుడైయుండి, ఆయన
యింటిమీద నమ్మకముగా ఉన్నాడు; ధైర్యమును నిరీక్షణవలని ఉత్సాహమును తుదమట్టుకు
స్థిరముగా చేపట్టినయెడల మనమే ఆయన యిల్లు.**

మొదటి మరియు రెండవ వచనములో మరొక సంయుక్తవాద వాంగ్మూలము కలదు, గ్రంథకర్త చర్చించుచున్న విషయంలో తన హృదయం ఎంతగా లీనమైయున్నదో అది కనుపర్చుచున్నది. మోషే నిజముగా ఒక ప్రవక్త మరియు విజ్ఞాపనములు చేయువాడునై యుండెను. ఆయన స్థానంలో మరొక ప్రవక్త వచ్చునని కూడా ఆయన ముందుగానే తెలియజెప్పాడు (ద్వితీయోపదేశ కాండము 18:15–18). ఈ నూతన "మోషే" మరియు నూతన "అపొస్తలుడు మరియు ప్రధాన యాజకుడు" కలిసి 2:17లో పరిచయము చేయబడినట్టుగా, ఒక "ఏర్పడిన నూతనత్వము" అయ్యారు. యేసు, క్రొత్త నిబంధన

ప్రకారం, మోషే మరియు అహరోనులు పాత నిబంధన ప్రకారం వహించిన పాత్రలు చేపట్టుచున్నాడని స్పష్టమవుతుంది.[1]

**వచనము 1. పరిశుద్ధ సహోదరులు** అనే పదజాలము క్రొత్త నిబంధనలో ఇచ్చట మాత్రమే ప్రయోగింపబడింది.[2] పౌలు ఇటువంటి పదజాలమునే, "విశ్వాసులైన సహోదరులకు" అంటూ కొలొస్సయులకు 1:2లో ప్రయోగించాడు, కాని "పరిశుద్ధులైన సహోదరులు" అనేది అసమానమైనదై యున్నది. వారు క్రీస్తుతో కూడ కలిగియుండిన సంబంధమునుబట్టి "సహోదరులు" "పరిశుద్ధులై" యుండాలి (గలతీయులకు 3:26, 27). "పరిశుద్ధ" ("holy") మరియు "పరిశుద్ధుడు" ("saint") అనే మాటలు గ్రీకు భాషలోని ఒకే మూల పదములో నుంచి పుట్టిన అనువాదములై యున్నవి: హ్రుస్త్రఅశీం, నామవాచకము మరియు హ్రుస్త్రఅ్పఓ, క్రియా పదము. దీనికి "వేరుపరచబడిన," దేవుని కొరకు ప్రతిష్టింపబడిన అని అర్థం. పాత నిబంధనలోని "పరిశుద్ధ జనము" అనే భావముతో గ్రంథకర్త దీనిని పరోక్షంగా పోల్చుచుండెనని స్పష్టమవుతుంది (నిర్గమకాండము 19:6; 1 పేతురు 2:9). "పరిశుద్ధ జనము" అనే పేరు పాత నిబంధనలో ఎనిమిది పర్యాయములు వాడబడింది. తొలిసారి అది ద్వితీయోపదేశకాండము 7:6లోను, చివరిసారి దానియేలు 12:7లోను అగుపిస్తుంది. క్రైస్తవులు నిజముగా దేవుని "పరిశుద్ధ," వేరుపరచబడిన జనమై (*hagioi*) యున్నారు.

మనము క్రీస్తునంగీకరించి, "క్రీస్తుయేసునందు దేవుని ఉన్నత పిలుపు" విషయంలో (ఫిలిప్పీయులకు 3:14) పురోభివృద్ధి చెందుటకు మొదలుపెట్టినప్పటి నుంచి **పరలోక సంబంధమైన పిలుపులో పాలు పొందినవారమై** యున్నాము. ఈ సందర్భమును మించితే, "పిలుపు" అనే పదమును పౌలు ఎనిమిది పర్యాయములు, పేతురు ఒక్కసారి ప్రయోగించారు; ఈ పదము క్రొత్త నిబంధనలో మరెక్కడను కనిపించదు. మన పిలుపు, దాని స్వభావంలో "పరలోక సంబంధమైనదై" యున్నది. "పరలోక సంబంధమైన" అనే విశేషణం హెబ్రీ పత్రికలో ఆరు పర్యాయములు అగుపిస్తుంది (6:4; 8:5; 9:23; 11:16; 12:22). అబ్రాహామునకియ్యబడిన పిలుపు ఆయనను నడిపించినట్లే, ఈ పదము మనలను "పరలోకపు యెరూషలేమునకు" (12:22), ఆ మీదట పరలోక సంబంధమైన దేశమునకు (11:16) నడిపిస్తుంది గనుక అది మన "పిలుపు" విషయంలో ప్రయోగింపబడింది.

**యేసు** అనే పేరు హెబ్రీయులకు 3:1లో పేర్కొనబడటం, ఇది రెండవసారి. రచయితకు యేసు నామము ఒక ప్రధాన విషయమై యుండింది; ఈ నామము హెబ్రీ పత్రికలో 14 పర్యాయములు దర్శనమిస్తుంది. ఈ పేరు ఇచ్చట పేర్కొనబడటం, యేసు వారిలో ఒకడుగా శరీరధారియై యుండెననే విశయాన్ని హెబ్రీయులు పూర్తిగా తెలిసికొనునట్లు, యేసు యొక్క మానవత్వమును నొక్కివక్కాణించుటకై యుంటుంది.

*Apostolos* అనే గ్రీకు పదము, **అపొస్తలుడు** అనే పదమునకు సంబంధించినదై యుండి, "పంపబడినవాడు" అని అర్థమిచ్చుచున్నది. ప్రత్యేకించి క్రొత్త నిబంధనలో, ఈ పదము "దేవుని రాయబారులుగా ప్రత్యేకమైన ఒక పని గలవారై, అత్యున్నతముగా ఆదరింపబడు విశ్వాసుల సమూహమును" సూచిస్తుంది.[3] అపొస్తలుడు అనే పదం క్రొత్త నిబంధనలో అనేక పర్యాయములు ప్రయోగింపబడినప్పటికిని, క్రీస్తు ఒక "అపొస్తలుడు" అని ఇచ్చటగాక మరెచ్చటనైనను పిలువబడలేదు.

*Apostellō* అనే క్రియా పదము, తరచుగా యేసునకు అన్వయింపబడుతుంది. ఇదొక సర్వసాధారణమైన పదమై యున్నది, క్రొత్త నిబంధనలో వందసార్లకు పైగా వాడబడింది. *Apostellō* అనే మాట క్రీస్తునుగూర్చి మత్తయి 15:24లో మొదటిసారి వాడబడింది.

మోషే మరియు యేసు దేవుని చేత ప్రత్యేకమైన బృహత్కార్యముల మీద పంపబడ్డారు (నిర్గమకాండము 3:10), గనుక ఇరువురును దేవుని అపొస్తలులుగా ప్రస్తావింపబడ్డారు.[4] బాప్తిస్మమిచ్చు యోహాను మరియు యేసు దేవుని చేత "పంపబడ్డాడరనే" విషయాన్ని యోహాను వ్రాసిన సువార్త నొక్కివాకాణిస్తుంది (3:33–34; 5:24, 36, 37; 6:29; 10:36; 11:42; 17:3; 1 యోహాను 4:10) కూడ చూడుము. యేసు క్రీస్తు దేవుని చేత పంపబడినట్టుగా, అపొస్తలులు యేసుక్రీస్తు చేత పంపబడిరి (యోహాను 17:18; 20:21).

"అపొస్తలుడు" అనే పదము యొక్క ప్రాథమిక అర్థం, "హర్తాహరుడు." యేసు నిజముగా మనకు దేవుని యొద్ద నుంచి వచ్చిన వార్తాహరుడై యుండెను. *Apostolos* అనే పదం, 2 కొరింథీయులకు 8:23 మరియు ఫిలిప్పీయులకు 2:25లో, సంఘములకు సంబంధించిన వార్తాహరులను సూచిస్తుంది. ఈ పదములో ఒక "(దౌత్య)రాయబారి"ని, ఒక ప్రభుత్వమునకు ప్రతినిధియై, ఆ ప్రభుత్వము పక్షాన పనులు చేపట్టుటకు అధికారముగలవానిని సూచించు అభిప్రాయం కలదు. ఈ పదములో గల ప్రాథమికమైన అర్థం, "మిషనెరీ" – అనగా ఒక బృహత్కార్యముపై పంపబడినవాడని అర్థమిచ్చు పదమునకు దగ్గర దగ్గరగా ఉన్నది. ప్రామాణికమైన గ్రీకు భాషలో, రణరంగములో ప్రవేశించడానికి ఏర్పరచుకొనబడిన వాహనముల (నౌకలు) వరుస విషయంలో లేదా ఒక నౌకాదళము యొక్క కార్యనిర్వహణ బాధ్యత అప్పగింపబడిన నౌకాదళాధిపతి విషయంలో ఈ పదము ప్రయోగింపబడింది.

క్రొత్త నిబంధనలో ఈ పదము ప్రాథమికంగా పన్నెండు మంది అపొస్తలుల గూర్చి వాడబడింది (మత్తయి 10:2–5), కాని బర్నబా (అపొస్తలుల కార్యములు 14:4, 14) వలె, ఇది సంఘము ఏర్పరచుకొనిన వార్తాహరులు లేదా మిషనెరీల గూర్చి కూడ వాడబడింది. ఈ పదము "అధికారం అప్పగింపబడి నియామకము చేయబడిన ఒకడు" అనే భావముగలదై యున్నది.

అపొస్తలుల కార్యములు 2:1–4 ప్రకారం, పరిశుద్ధాత్మ శక్తి వారి మీదికి దిగివచ్చినప్పుడు పన్నెండు మంది శిష్యులకు సంపూర్తి అధికారం అప్పగించడం జరిగింది. ఈ హేతువునుబట్టి, వారి మీదికి పరిశుద్ధాత్మ దిగివచ్చునంత వరకు వారు వేచియుండాలని వారికి ఆజ్ఞాపింపబడింది (లూకా 24:49; అపొస్తలుల కార్యములు 1:8). పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందిన మీదట, అద్భుతకార్యములు చేయుటకు గల ఆయన శక్తితోపాటు, వారు వాక్యమును బోధించడానికి సంపూర్తిగా అర్హులయ్యారు. వారి అధికారము చిట్టచివరకు మరియు సంపూర్తిగా యెరూషలేములోని సామాన్య ప్రజానీకం మరియు సంఘముపై, అననీయ మరియు సప్పీర మరణము ద్వారా – దాని గూర్చి చదువుచు మనము తెలిసికొనుచున్నట్టుగా – ప్రభావం చూపింది (అపొస్తలుల కార్యములు 5:1–11). దిగ్భ్రాంతిని కలుగజేయు ఈ సంఘటన విశ్వాసులంతా తమ తమ డబ్బును అపొస్తలుల యొద్దకు తీసికొనివచ్చుచుండిన ఒక కార్యక్రమములో సంభవించింది. ఈ సంఘటన, ఇతర అద్భుతకార్యములతోపాటు (అపొస్తలుల కార్యములు 5:12), కొందరి హృదయాల్లో భయందోళనలు సృష్టించింది, వారు అపొస్తలులతో కూడ సన్నిహిత సంబంధం

కలిగియుండిరను విరక్తిని సహితం కలుగజేసింది. ఏది ఏమైనా, ఈ భయము (5:13) సంఘ ఎదుగుదల విషయంలో ఎవ్విధంగాను ఒక ఆటంకమై యుండలేదు (5:14). ఇందుకు భిన్నంగా, అపొస్తలులు మరియు వారి అధికారము యెడల ప్రదర్శింపబడు మనఃపూర్వకమైన మర్యాద సంఘము యథార్థముగా ఎదుగుటకు కీలకమై యున్నదనే విషయం మనకు స్పష్టంగా తెలియాలి.

ఈ రోజుల్లో నూతన అపొస్తలులు ఎవరును లేరు, ఏలయనగా ప్రేరేపింపబడిన వారి మాటల ద్వారా సంపూర్ణ అధికారంతో మనతో మాటలాడుచున్న వీరే యింకను మనకు అందుబాటులో ఉన్నారు. పన్నెండు మందికి వాగ్దానము చేయబడిన సహాయము, యోహాను 14–17 అధ్యాయములలో వివరింపబడినట్టుగా, వారికి పరిశుద్ధాత్మ చేత అందజేయబడవలసినదై యుండింది. ఆ వాగ్దానములు (సత్యమును గూర్చిన వెల్లడింపులు, యేసు బోధించిన వాటన్నిటిని జ్ఞాపకముంచుకొనుట, భవిష్యత్ సంఘటనల గూర్చిన ఎరుకను సంపాదించుకొనుట; యోహాను 14:26; 16:13) ఈనాడు మనకు సార్థకమై యున్నవని కొందరు స్వాధికారంతో చెప్పుకుంటుంటారు. ఏది ఏమైనా, ఇటువంటి అధికారములు నేటి క్రైస్తవులకు వాగ్దానం చేయబడలేదని స్పష్టమవుతుంది. వాగ్దానం చేయబడి యుండినట్లయితే, మనము లేఖనములకు నూతన అధ్యాయములను చేర్చెడివారమే.

యేసు, దేవుని చిత్తమును నెరవేర్చుచు, నూతన సమావేశమును అనగా సంఘమును స్థాపించడానికి, మానవులమైన మనకు దేవుని "వార్తాహరుడై" యున్నాడు. ఆయన ఈ పనులను అపొస్తలుల ద్వారా, అనగా పరిశుద్ధాత్మ చేత ప్రేరేపింపబడిన వారి ద్వారా చేసాడు. ఈ వాస్తవముల దృష్ట్యా, ఆయన మోషే కంటే లేక మరెవ్వరైనా సరే వారి కంటె గొప్ప అపొస్తలుడై యున్నాడు.

ఈ పత్రిక రచయిత మన **ఒప్పుకోలు** గూర్చి మాటలాడుచున్నాడు "ఒప్పుకోలు" (*homologia*) అనేది విశ్వాస సంబంధమైన సుస్థిర వాంగ్మూలమును సూచింపవచ్చు. పాత నిబంధన ప్రకారం, ఈ పదము ధర్మశాస్త్రమును అంటిపెట్టుకొని యుండుటకు సూచించింది (నిర్గమకాండము 24:3; LXX). క్రొత్త నిబంధన ప్రకారం, మనము "మంచి ఒప్పుకోలును" అనగా, "అనేక మంది సాక్షుల" సమక్షంలో తిమోతి ఒప్పుకొనిన ఒప్పుకోలును అంగీకరిస్తాము (1 తిమోతి 6:12). "ఒప్పుకోలు" అనగా పొంతి పిలాతు నొద్ద యేసు ఒప్పుకొని సాక్ష్యమిచ్చిన విషయమై యన్నదని పౌలు గుర్తించాడు (1 తిమోతి 6:13). ఆయన రాజ్యము సత్యమును గూర్చినదై, అది ఆత్మసంబంధమైనదై యున్నదని మన ప్రభువైన యేసు క్రీస్తు అన్యమతారాధికుడైన ఈ అధికారి యెదుట ప్రకటించాడు (యోహాను 18:36–38). తిమోతి చేసినట్టుటగా, సాక్ష్యమిచ్చుట అనగా, ఒప్పుకొనుచున్న వాని జీవితమునకు యేసే ప్రభువైయున్నాడని ప్రకటించే "ఒప్పుకోలు"ను ఒప్పుకొనుయై యున్నది. అనగా, "యేసు క్రీస్తు, దేవుని కుమారుడై యున్నాడని నేను నమ్ముచున్నానని" చెప్పుట (అపొస్తలుల కార్యములు 8:36–38), ఈ వాస్తవమును అంగీకరించుటయై యున్నది. ఇది, "యేసే ప్రభువై యున్నాడను" అదే ఒప్పుకోలై యున్నది (రోమీయులకు 10:9, 10). ఇటువంటి మాటలను మనఃపూర్వకంగా పలుకుట "మంచి ఒప్పుకోలు"ను ఒప్పుకొనుటయై యున్నది; ఈ సత్యమును తృణీకరించుట, యేసు, క్రీస్తు కాదని చెప్పుటయే అవుతుంది, మరియు ఆయన మనలను ఎరుగడనుట దీని

ఫలితమవుతుంది (మత్తయి 10:32, 33).

"ఒప్పుకోలు" అనే పదమునకు సమానార్థమునిచ్చు పదము 1 తిమోతి 6:12లో కూడా కలదు, కాని ఇచ్చట దానికొక ఉపపదమున్నది గనుక అది "మంచి ఒప్పుకోలు" "the good confession." అని అనువదింపబడింది. మనము క్రీస్తును మన ప్రభువుగా అంగీకరించినప్పుడు, ఆయన మనకు **ప్రధాన యాజకుడవుతాడు**. క్రీస్తునంగీకరించి ఆయనను హత్తుకొనుట "ఒప్పుకోలు" అని పిలువబడుతుంది ఎందుకనగా ఒకడు తన క్రైస్తవ నడకను ఆరంభించుటకు అదొక ఆవశ్యకమైన మెట్టై యున్నది. 1 తిమోతి 6:12, 13 మరియు మత్తయి 16:16-18, ఒప్పుకొనబడిన "మంచి ఒప్పుకోలు"నకు ఉదాహారణములను మనముందుంచుచున్నవి. ఆయన రోమీయులకు వ్రాసిన పత్రికలో, రక్షణ పొందడానికి ఇవ్విధమైన అంగీకారము ఆవశ్యకమని పౌలు చెప్పుచున్నాడు (10:9, 10). మనము యేసును ప్రభువుగా, దేవుని కుమారునిగా గుర్తించాల్సివున్నది. ఎవడైనను విశ్వాసము చేత మాత్రమే రక్షింపబడగలిగినట్లయితే, ఒప్పుకోలు అనేది అవసరం ఉండదు.

మత్తయి 10:32లో గల "ఒప్పుకోలు" కొనసాగుచునే యుండు ఒక చర్యయై యున్నది, గనుక అది కేవలము ఒకడు సువార్తకు లోబడుచూ ఒప్పుకొను విశ్వాసమునకు సంబంధించిన వాంగ్మూలమును సూచించుట లేదు. "ఒప్పుకొనుచుండు" జీవితము ద్వారా వాడు దేవుని బిడ్డయై యున్నాడనే విషయాన్ని ప్రతి క్రైస్తవుడు అనుదినము ప్రదర్శించుచుండవలెను. క్రీస్తును ప్రభువుగా ఒక్కసారే ఒప్పుకొనిన విషయాన్ని మరియు ఇదే ఒప్పుకోలు కొనసాగుచుండుటను హెబ్రీయులకు 4:14 మరియు 10:23 మన మనస్సులకు గుర్తుచేయుచున్నవి. 2 కొరింథీయులకు 9:13, "ఒప్పుకొనుట యందు మీరు విధేయులగుట"ను సూచిస్తుంది, అనగా మనము స్వాధికారముతో చెప్పుకొను విశ్వాసముతో సామరస్యముగల జీవితమును జీవించాల్సివున్నదని దీని అంతర్భావమై యున్నది. మాసిదోనియలోని విశ్వాసులు చేసింది ఇదే (2 కొరింథీయులకు 8:1-5), గనుకనే వారు కూడ అవసరములో నున్న వారి అవసరములు తీర్చబడునట్లు ధారాళంగా ఇవ్వవలెనని కొరింథీయులు విన్నవించుకొనబడ్డారు.

**వచనము 2.** యేసు **నమ్మకముగా ఉండెనని** (ఉండెను = భూతకాలము) NASB చెప్పుచున్నది; కాని గ్రీకు భాషలోని మూల గ్రంథ పాఠము వర్తమానకాలమును ప్రయోగించుచున్నది, గనుక అది "యేసు నమ్మకమైనవాడై యున్నాడు" అని అర్థమిచ్చుచున్నది. "నమ్మకమైన" అనే పదం మరొక కీలకమైన పదమై యున్నది, హెబ్రీ పత్రికలో ఆరు సార్లు వాడబడింది, పౌలు రచనలలో ముప్పైమూడు సార్లు వాడబడింది. యూదా మత బోధకులు సంఖ్యాకాండము 12:7 (LXX)ను మోషే ప్రదర్శించిన స్వామిభక్తికి ఒక రుజువుగా ఉల్లేఖించుచుండిరి.[5] వారు వెడలి వచ్చిన ఐగుప్తు దేశానికి వెనుదిరగాలని ఆశించుచుండిన ఇశ్రాయేలీయులు చేసికొనిన బంగారు దూడ విషయంలో అహరోను దారి తప్పినప్పుడు మోషే నమ్మకమైనవాడై యుండెను (నిర్గమాకాండము 32:1-20).

దేవుని **యిల్లు** దేవుని కుటుంబమై యున్నది మరియు అది క్రీస్తు ఏలుచుండు సంఘముగా వర్ణింపబడింది (1 తిమోతి 3:15). మోషేతో ముడిపెట్టబడిన "యిల్లు" యూదు నియమమును సూచించుచున్నది. దానిని నిర్మించడంలో మోషే దేవుని ఆదేశములను అమలు చేసాడు.

అలాగైతే, ఈ రెండు వచనములోని ప్రాముఖ్యమైన ఆలోచన ఏమైయున్నది? కచ్చితంగా, యేసు, దేవుని అపొస్తలుడై, మన ఒప్పుకోలునకు ప్రధాన యాజకుడై, మరియు ఆయనను నియమించినవాని యెడల నమ్మకమైనవాడై యున్నాడు, అందుచేత మోషే కంటె యేసే గొప్ప అపొస్తలుడై యున్నాడనేది దీనిని మించియున్న తుది ఆలోచనయై యున్నది.

**వచనములు 3-4.** యేసు, **మోషే కంటె ఎక్కువ మహిమకు అర్హుడై** యున్నాడు (వచనము 3). ఒక **యిల్లును నిర్మించువాడు** ఆ **యింటిలో** కేవలము ఒక పరిచారకుడై యున్నవాని కంటె **ఎక్కువ ఘనమైనవాడై యున్నాడు**. Sistine Chapel లోని లోకప్పుపై అతడు చిత్రించిన సొగసైన తన సొంత కళాత్మక కార్యము కంటె Michelangelo (1475-1564) ఎక్కువ ఘనమైవాడై యున్నాడు. ఆయన తన తుది అభిప్రాయాలను వెల్లడించడానికి ఆయన ఉపయోగించిన దూరదర్శిని (టెలిస్కోప్) కంటె గలిలయో, "ఆధునిక ఖగోళశాస్త్ర పితామహుడు" ఎక్కువ మర్యాదకు అర్హుడై ఉన్నాడు.

మోషే మరణించిన 1, 500 సంవత్సరముల వరకు కూడ యేసు జన్మించలేదు గనుక మోషే ఒక సభ్యుడై యుండిన యిల్లును యేసు ఎలా కట్టగలడు? నిత్యత్వముగల క్రీస్తు స్వభావము గూర్చి హెబ్రీ పత్రికలో ఇది మరొక స్పష్టమైన ధ్వనింపై యున్నది. నరావతారమెత్తక మునుపు ఆయన నిత్యత్వములో తండ్రితో కూడ సహజీవనము చేయుచుండినప్పుడు తండ్రితో కూడ తన పనిలోని ఒక భాగంగా ఆయన ఆ పని చేసాడు. ఈ వాస్తవము హెబ్రీయులకు 1:2లోని అంతర్భావమై యున్నది మరియు యోహాను 1:1-3లో సుస్పష్టంగా చెప్పబడింది. హెబ్రీయులకు 13:8 గంభీరమైన ఒక అభిప్రాయమై, "యేసు క్రీస్తు నిన్న, నేడు, ఒక్కటే రీతిగా ఉన్నాడు; అవును యుగయుగములకును ఒక్కటే రీతిగా ఉండునని" చెప్పుచున్నది.

అలాగని, గ్రంథకర్త మోషేను అల్పమైనవానిగా చేయుచుండలేదు. ఈ గొప్ప పితరుని నమ్మకత్వమును ఆయన ఒప్పుకున్నాడు, కాని ఆ ఇంటిలో మోషే ఒక పరిచారకుడుగా మాత్రమే ఉండిన "యిల్లును కట్టినవాడు" యేసు అని చూపిస్తున్నాడు. పాత నిబంధనలో దేవుని కుటుంబమై యుండిన వారిలో మోషే నమ్మకమైన పరిచారకుడై యుండెను (సంఖ్యాకాండము 12:7). సన్హెడ్రిన్ మహా సభ నుద్దేశించి ఆయన చేయుచుండిన ఉపన్యాసములో స్తెఫను పేర్కొనినట్టుగా, మోషే "అరణ్యములోని సంఘమందు" ఉండెను (అపొస్తలుల కార్యములు 7:38).

ఆయన తన యిల్లును, సంఘమును (మత్తయి 16:18) కట్టుచున్నవాడుగా, యిల్లు మరియు అందులో పరిచారకుడుగా పనులు చేసినవాని కంటె యేసు గొప్పవాడై యున్నాడు. ఒక చిత్రమును చిత్రించిన కళాకారుడు తన చిత్రము కంటె, ఒక శిల్పమును చెక్కిన శిల్పకారుడు తన శిల్పము కంటె, లేదా ఒక భవన నిర్మాణమునకు రూపము నిచ్చిన భవనశిల్పి ఆ భవనము కంటె ఎక్కువ ఘనమైనవాడై యున్నాడు.

యేసు "యిల్లును" కట్టుట గూర్చిన ఆలోచన జెకర్యా 6:12, 13లో నుంచి తీసికొనబడిందని స్పష్టమవుతుంది. దేవుని యిల్లును దావీదు కుమారుడు కట్టునని దేవుడు వాగ్దానం చేసాడు: "అతడు నాకు ఒక మందిరమును కట్టించును, అతని సింహాసనమును నేను నిత్యస్థాపన చేసెదను" (1 దినవృత్తాంతములు 17:12). ఈ విధంగా, సకల యుగములందలి దేవుని నీతిమంతులైన పరిశుద్ధులు ఆ యింటిలో ఉన్నారు గనుక, పాత

నిబంధన "యిల్లు" మరియు క్రొత్త నిబంధన "యిల్లు" సంఘీభావంతో కలిసిపోవుచున్నట్టు కనబడుతుంది. ఈ సత్యము హెబ్రీయులకు 12:23లో నొక్కివక్కాణింపబడింది, మరియు "సంపూర్ణ సిద్ధి పొందిన నీతిమంతుల ఆత్మలు" అని అచ్చట వ్రాయబడియున్న ప్రస్తావనలో ఎప్పుడైనా జీవించినవారందరు చేరియుందురు.

**వచనములు 5, 6. మోషే నమ్మకమైనవాడై యుండెను,** కాని ఆయన **ఒక పరిచారకుడు**[6] మాత్రమే, అయితే యేసు **కుమారుడై యుండిన ఆ యింటి మీద నమ్మకముగా ఉన్నాడు**. అదే విధంగా, మోషే కట్టిన "యిల్లు" క్రీస్తు కట్టిన దాని కంటె తక్కువ విలువగలదై యుండెను. మోషే కట్టిన యిల్లు, క్రీస్తు యింటి యొక్క "నిజస్వరూపమునకు" (ఒక నమూనాకు మూలం) ఒక ఛాయయై (నమూనా) యుండింది. ఇదే ఆలోచనను కొలొస్సయులకు 2:17 మరియు హెబ్రీయులకు 10:1 వెల్లడించుచున్నవి.

మోషే ధర్మశాస్త్రము మతపరమైన మరియు ఇశ్రాయేలీయుల పౌర ప్రభుత్వానికి ప్రవర్తనా నియమావళిగా ప్రయోజనకరమయ్యింది. ధర్మశాస్త్రము భక్తిహీనులు మరియు పాపుల కొరకు ఇవ్వబడిందని 1 తిమోతి 1:8-11 సూచించుచున్నది; వారి పాపమును వారికి చూపిస్తూ, వారి జీవితము మరియు ప్రవర్తనా విధానము కొరకు ఒక ఉదారమైన పద్ధతి అవసరమై యున్నదని వారికి తెలియజెప్పడానికి అది ఉద్దేశింపబడింది (గలతీయులకు 3:19; రోమీయులకు 7:7). క్రీస్తు వచ్చునంత వరకు పాపమును ప్రతిరోధిస్తూ, విశ్వవ్యాప్త విగ్రహారాధన విస్తరనను మరియు తద్వారా విస్తరించు నిరోధించడానికి అది ఉద్దేశింపబడింది (గలతీయులకు 3:19).

ఇంకా, క్రీస్తు సంఘమునకు ఒక నమూనాను సమకూర్చడం పాత నిబంధన యొక్క ప్రధాన సంకల్పమై యుండింది (హెబ్రీయులకు 8:4, 5 చూడుము). క్రీస్తు తన యిల్లంతటిపై నమ్మకముగా ఉండువాడు మాత్రమే కాదు, కాని ఆయన యొక్క నూతన ఆత్మసంబంధమైన కుటుంబమును కట్టువాడును అయియుండును (మత్తయి 16:18; 1 పేతురు 2:5, 9). సంఘము విషయంలో అదొక పరిపూర్ణమైన నమూనాయై యుండునట్లు పాత నిబంధన పద్ధతికి సంబంధించినంత వరకు దేవుడాయనకు సెలవిచ్చిన ఆజ్ఞలలోని ప్రతి విషయాన్ని అక్షరాలా అనుసరించుటలో మోషే నమ్మకమైనవాడై యుండెను.

**మనమే ఆ యిల్లు** అంటున్నాడు రచయిత. మనము దేవునికి లోబడుచు, తన ప్రజలు కలిగియుండాలని దేవుడు కోరుచుండు చిత్తవృత్తిని సొంతం చేసికొనినప్పుడు, నిజమైన "ఇశ్రాయేలీయులమై" యుందుము. క్రీస్తు నందు బాప్తిస్మము పొందినవాడు, విశ్వాసము ద్వారా, క్రీస్తులో ఒక భాగం, మరియు అబ్రహాము "సంతానము"లో ఒక భాగమవునని గలతీయులకు 3:26-29 మరియు 6:16 స్పష్టం చేస్తున్నాయి.

**మనము ధైర్యమును మరియు నిరీక్షణవలని ఉత్సాహమును తుదమట్టుకు స్థిరముగా చేపట్టిన యెడల**, మనము నూతన నిబంధన ఇశ్రాయేలీయులమవుదుము. పాఠకులు తమ స్వధర్మమును విడిచిపెట్టుటను నిరోధించడానికి ఈ హెచ్చరిక మరొక జ్ఞాపకమై యున్నది (3:12-15). క్రీస్తు వాక్యమునందు కొనసాగుచుండుట ద్వారా మాత్రమే మనము ఆయనకు నిజముగా శిష్యులమై యుండగలము (యోహాను 8:31). మన నిరీక్షణ, "ధైర్యముతో కూడిన ఆత్మవిశ్వాసం"పై (MSG) ఆధారపడియున్నది. ఇటువంటి "ఆత్మవిశ్వాసం" (*parrēsia*) కలిగియుండుట అనగా ఏదో ఒక విషయమై "అతిశయించుట" అని అర్థం.

"అతిశయించుట" అనే మాటకు సరిపడు మాట *kauchēma*, "సాహసంతో కూడిన సంతోషాతిశయము" అను అర్థమీయవచ్చు, మరియు అది ప్రభువు పట్ల పూజనీయమైన ఆత్మవిశ్వాసం గలదై యుండవచ్చు.[7] ఈ పత్రిక వ్రాయబడిన క్రైస్తవులు, ఆత్మవిశ్వాసంతో కూడిన ప్రభువునందలి నిరీక్షణను కోల్పోయే అపాయములో చిక్కుకొన్నవారై యుండిరి.[8]

నిశ్చయంగా, ఈ జీవిత యాత్ర ముగిసినప్పుడు, కేవలము మన విశ్వాసమును "తుద మట్టుకు" "స్థిరముగా చేపట్టినయెడల" అనే దానికి సంబంధించిన వాగ్దానము కాదు, కాని వాస్తవమై యున్న నిత్యజీవమును పొందుదుము. ప్రభువు యింటిలో భాగమై యుండుటకోసం, మనము దానిలోని నమ్మకమైన పరిచారకులముగా నిలిచియుండాలి. మనము క్రీస్తునందు పదిలముగా ఉంటున్నాము, కాని విధేయతతో కూడిన మన విశ్వాసమునుబటియే మనము భద్రపరచబడుదుము (1 పేతురు 1:3–5).

విశ్వాసమనేది మన వంతుకు మనము ప్రదర్శించవలసిన విధేయతకు సంబంధించిన ఒక చర్యయైయున్నది మరియు అది దేవుని సూటియైన వరము కాదు. ఎఫెస్సీయులకు 2:8లో ప్రస్తావింపబడిన "వరము," రోమీయులకు 6:23 ధ్రువీకరించుచున్నట్టే, విశ్వాసము కాదు కాని రక్షణయై యున్నది. బైబిల్‌ను జాగ్రత్తగా చదివేవారు, KJV, NKJV, మరియు NASBలో ఎఫెసీయులకు 2:8లోగల "it" అనే ఆంగ్ల పదము *ఏటవాలు* అక్షరములలో ఉన్నదని గమనిస్తూ, ఈ పదము మూల గ్రంథ పాఠములో లేదనే విషయాన్ని గ్రహిస్తారు. ఈ "వరము" అనేది విశ్వాసమై యున్నదను అభిప్రాయమును కొన్ని భాషాంతరీకరణములు కలిగించుచున్నవి, అయితే గ్రీకు భాష దీనిని అనుమతించదు. విశ్వాసమనేది దేవుడు మనకు ప్రత్యక్షత ద్వారా ప్రసాదించు ఒక పరోక్ష వరమై యున్నది (రోమీయులకు 10:17). మన విశ్వాసము మనలను నడిపించు రక్షణ విధానమును ఆయన ఏర్పాటు చేసాడు. వారు రక్షణ పొందవలెనని పేతురు తన ప్రేక్షకులకు పెంతెకొస్తు దినాన తెలియజెప్పాడు (అపొస్తులుల కార్యములు 2:40; ఖజీఏ) అంతమాత్రమేగాక, మనము మన "సొంత రక్షణను కొనసాగించవలెనని" పౌలు చెప్పాడు (ఫిలిప్పీయులకు 2:12). నిశ్చయంగా, మన రక్షణ విషయంలో దేవుడే చొరవ తీసుకుంటూ దానిని సజీవంగా ఉంచుతున్నాడు. గనుక విధేయతతో మనము చేపట్టే ఏ చర్యయైనను వాస్తవంగా మన విమోచనను సంపాదించదు లేదా అందుకు మనలను యోగ్యులను చేయదు. అట్లయినను, విశ్వాసము క్రియలతో కూడినదై యుండుట అవశ్యకమై యున్నది. విశ్వాసమంటేనే దేవుడు మనకు నియమించిన ఒక "క్రియ"యై యున్నది (యోహాను 6:29).

3:6లో పేర్కొనబడినట్టుగా మనము "స్థిరముగా నుండు ధైర్యమును నిరీకణవలని ఉత్సాహమును" తుదమట్టుకు న్యాయసమ్మతముగా చేపట్టగలమా? "మనము నిరీక్షణకు సంబంధించిన ధైర్యమును మరియు అతిశయమును గట్టిగా పట్టుకొనిని యెడల" అని చీరేఎలో వ్రాయబడి యున్నది. "ధైర్యము" అని అనువదింపబడిన నామవాచక పదము "దాపరికంలేనితనము," "సాహసము," "బాహాటము," మరియు "ఆత్మవిశ్వాసము" అనే అర్థముల నిచ్చుచున్నది. రాజ్యములో గర్వమునకు చోటున్నదా? ఉన్నట్టే అగుపిస్తుంది, కాని ఈ గర్వముండగల విషయమేమిటి? మన విశ్వాసమును మనము గట్టిగాను ఆత్మవిశ్వాసంతోను పట్టుకొనియున్నామని మనకు తెలిసియున్నప్పుడు, అది రాజ్య వ్యాప్తి గూర్చిన అత్యాసక్తియై యుండవచ్చు. ప్రభువునందలి గర్వము మరియు ఆయన మనకు ఏమేమీ చేయునో అనే

విషయం, మన సొంత సాధింపులనుబట్టి ఉప్పొంగిపోయే స్వాతిశయము లేకుండానే మనలో ఉండవచ్చు.

మన నిరీక్షణ మరియు గర్వము యేసునందుంటాయి. స్వయంగా సూత్రీకరించుకున్న ఆత్మసంబంధమైన స్థాయిలో నుండు గర్వము మలను పరిసయ్యుల గుంపులో, అనగా వారి ప్రార్థనలు దేవాలయము యొక్క ఎత్తైన శిఖరమును దాటి ఆవలకు చేరని వారి గుంపులో, చేర్చుతుంది (లూకా 18:10–14). ఇటువంటి గర్వము "నాశనమునకు ముందు నడుచును" (సామెతలు 16:18). ఈ పత్రిక గ్రహీతలలో సరైన గర్వము మరియు నిరీక్షణ బలపర్చబడవలసిన అవసరం ఎంతైనా ఉన్నది ఎందుకనగా వారి ధైర్యమును మరియు నిరీక్షణ వలన ఉత్సాహమును వారు కోల్పోవుచుండిరి.

మన గర్వమునకు గల మూలాధారం మన నిరీక్షణ యుందున్నది – ఇది మోషే మరియు ధర్మశాస్త్రము మనకిచ్చిన అన్ని విషయముల కంటెను ఎంతో ఎక్కువ ఉత్తమమైనదై యున్నది. ఈ విధంగా గర్విష్టులై యుండిన యూదులు మరియు యూదా మత బోధకులు ప్రదర్శించుచుండిరని స్పష్టమవుతున్న మరొక విమర్శ తగ్గింపబడుచున్నది, ఎందుకనగా ఇశ్రాయేలీయుల నిరీక్షణ మోషేలో లేకుండింది. హెబ్రీయులకు 7:18, 19లో ఈ "శ్రేష్ఠమైన నిరీక్షణ" నిర్దిష్టంగా పేర్కొనబడి యున్నది, మరియు ఇది నూతన నిబంధనలో కనబడుచున్నది, "దాని ద్వారా మనము దేవుని యొద్దకు చేరుదుము."

యేసు నిజముగా మోషే కంటే గొప్పవాడై యున్నాడు. ఆయన అతి గొప్ప అపొస్తలుడు, అతి గొప్ప నిర్మాణకుడు, మరియు కుమారుడై యున్నాడు, దాసుడు కాడు. ఆయన మోషే కంటే గొప్పవాడై యుండుట మాత్రమే కాదు, కాని ఆయన అహరోను కంటెను, అనగా ప్రధాన యాజకుడై యుండిన వాని కంటెను గొప్పవాడై యుండెను. యేసు నిత్య నివాసమును సృజించాడు మరియు అందులో ప్రధాన యాజకుడుగా పరిచర్య చేయుచున్నాడు!

## క్రీస్తు యొక్క విశ్రాంతి (3:7–4:13)

### హృదయ కాఠిన్యత తగదను హెచ్చరిక (3:7–19)

లేఖనానుసారమైన రుజువు (3:7–11)

**7మరియు పరిశుద్ధాత్మ యిట్లు చెప్పుచున్నాడు.**

**8–నేడు మీరాయన శబ్దమును వినినయెడల, అరణ్యములో శోధన దినమందు**
**కోపము పుట్టించినప్పటివలె**
**మీ హృదయములను కఠినపరచుకొనకుడి.**
**9నలువది సంవత్సరములు నా కార్యములను చూచి**
**మీ పితరులు నన్ను పరీక్షించి శోధించిరి.**
**10కావున నేను ఆ తరమువారివలన విసిగి**
**–వీరెల్లప్పుడును తమ హృదయాలోచనలలో**
**తప్పిపోవుచున్నారు**
**నా మార్గములను తెలిసికొనలేదు**

**11గనుక నేను కోపముతో ప్రమాణము చేసినట్టు**
**వారు నా విశ్రాంతిలో ప్రవేశింపరని చెప్పితిని.**

మనము హెబ్రీయులకు 3:1-6 వచనములలో గమనించిన విషయాల దృష్ట్యా, ఒక సమానాంతరమును మనము వెలికితీయవచ్చు: దేవుని నూతన నిబంధన ప్రజలముగా, మనము పాత నిబంధన ప్రజలవంటివారమై యున్నాము, వాగ్దానము చేయబడిన దేశము దిశగా కదలి వెళ్లుచు, అరణ్య ప్రదేశములో సంచరించుచునే యున్నాము. క్రీస్తు, మోషే కంటే గొప్పవాడై యున్నవాడు, మన నాయకుడై యున్నాడు, గనుక మనము వాగ్దాన దేశమునకు, పాత నిబంధనలో వాగ్దానము చేయబడిన దాని కంటె శ్రేష్ఠమైన దేశమునకు చేరునట్లు ఆయనను వెంబడించుచున్నాము.[9] ఈ విధంగా పాత నిబంధన ప్రజలకు ఇవ్వబడిన హెచ్చరికలు క్రొత్త నిబంధన ప్రకారమైన ప్రజలకు సహితం సమానంగా వర్తింపజేయబడును.

రచయిత తన పాఠకులకు ఇచ్చుచున్న మందలింపు సహజంగానే "మరియు" అనే పదముతో విభాగింపబడింది. ఈ పదము రెండు పర్యాయములు అగుపిస్తుంది (వచనము 7, మరియు వ 10లో "కావున") మరియు మూడవ పర్యాయం కూడ కనబడుచున్నది (వచనము 11లో "గనుక").

**వచనము 7. పరిశుద్ధాత్మ యిట్లు చెప్పుచున్నాడు** అనే పదజాలమును గ్రంథకర్త LXX అనువాదంలో నుంచి ఉల్లేఖించి చెప్పుచున్నప్పటికిని, కీర్తనలు 95 దేవుని చేత సూటిగా ప్రేరేపింపబడిన కీర్తనగా అతడు పరిగణలోనికి తీసుకున్నాడనే విషయాన్ని ఈ పదజాలం తేటతెల్లం చేయుచున్నది. ఇంతేగాక, "చెప్పుచున్నాడు" అనే పదము వర్తమాన కాలములో ఉన్నది, గనుక దేవుడు ఆ దినములలో వలెనే నేడు సహితం లేఖనముల ద్వారా మాటలాడుచున్నాడని సూచించుచున్నది బైబిలంతా కూడ ప్రేరేపింపబడిన రచయితల ద్వారా దేవుడు మానవులతో మాటలాడిన అనేక భాగాలతో కూడినదై యున్నది (2 పేతురు 1:20, 21). కాబట్టి పాపము మరియు స్వధర్మ భ్రష్టత్వమునకు విరోధముగా పాత నిబంధనలో ఇవ్వబడిన హెచ్చరికలు క్రొత్త నిబంధనలో మనము చదువున్నట్టుగా, మనకు సహితం వర్తించుచున్నవై యున్నవి.

గ్రంథ కర్త కీర్తనలు 95:7-11లో నుంచి ఉల్లేఖించుచున్నాడు. ఈ వాక్యభాగము ఇశ్రాయేలీయులు అరణ్యములో గడిపిన జీవితమునకు సంబంధించిన కథలోని రెండు సంఘటనలను జోడించుచున్నది. ఒక సందర్భములో, వారు త్రాగడానికి నీళ్లు లేనందువలన నిరాశానిస్పృహలతో నిండిన ఇశ్రాయేలీయులు మోషేకు విరోధంగా సణిగారు (నిర్గమకాండము 17:1-7). అటువారువాత, కనాను దేశమును వేగుచూచుటకు వెళ్లినవారు దాని గూర్చి వెనుకకు తీసికొనివచ్చిన అసంతుష్టిని కలుగజేసే నివేదిక వలన వాగ్దానము చేయబడిన దేశముపై తక్షణమే దాడిచేసి దానిని ఆక్రమించుకోడానికి అనేకులు నిరాకరించారు (సంఖ్యాకాండము 13:25-14:4). ఈ రెండు సందర్భములు సహితం అరణ్యములో సంచరించుచుండిన ఇశ్రాయేలు ప్రజలు ప్రదర్శించిన అల్పవిశ్వాసమును బయటపెట్టుచున్నవి; ఈ రెండూ కూడ దేవుని యందలి అపనమ్మకమునుబట్టియే తలెత్తినవి. మనము దేవుని ప్రజలము లేదా 'నేను దేవుని బిడ్డను' అని స్వాధికారంతో చెప్పుకొనడం

ఒక ఎత్తైతే, మన అవసరములు తీర్చబడునట్లు ఏది ఉత్తమమో దేవునికి తెలియును గనుక ఆయన దానినే మనకు అనుగ్రహించునని నమ్మడం మరొక ఎత్తై యున్నది.

**వచనములు 8-10.** దేవుడు **కోపము తెచ్చుకున్నాడు**, కాని ఆయన కోపపడుట కంటె ఎక్కువగా దుఃఖించాడు; వాస్తవానికి ఆయన "ఆ తరమునకు విరోధంగా 'కోపోద్దీప్తుడయ్యాడు.'"[10] Raymond Brown ప్రకారం, దేవుడు "ఆ తరమును అసహ్యించుకున్నాడు!"[11] ఆయన న్యాయసమ్మతంగా కోపోద్రేకుడయ్యాడు ఎందుకనగా ఆయన వారి పట్ల తన కృపను చూపించుచుండినప్పటికిని, ప్రజలు ఎడతెరిపిలేకుండా ఆయనకు అవిధేయులగుచుండిరి. కచ్చితంగా, ఈనాడు సహితం ఒకడు తన **నలుబది సంవత్సరముల** జీవిత కాలములో దేవునికి విరోధముగా తిరుగుబాటు చేస్తూ తిరుగుచుండువాడు దేవునికి కోపం పుట్టిస్తాడు. ఇశ్రాయేలీయులకు ఇయ్యబడిన అవే మందలింపులు ఈనాడు మనకు కూడ అవసరమై ఉన్నాయి. వారు దేవునిని దుఃఖపరచినట్లే, మనము కూడ ఆయనను దుఃఖపరచగలము.

మనము ఈ విషయం పట్ల తక్షణ శ్రద్ధను చూపించాల్సిన అవసరమున్నది. దేవుడు మనకు మరొక రోజును, మరొక తరుణము నిస్తాడని ఎక్కడా హామీ ఇవ్వడములేదు, కాబట్టి మనము చేయాల్సిన విధులు **ఈనాడే** చేసి ముగించాలి. ఈ విషయాన్ని సువార్త యెడల మనము చూపించాల్సిన ప్రాథమిక విధేయతకు అన్వయించినా (మార్కు 16:16; అపొస్తలుల కార్యములు 2:38), లేదా విశ్వసనీయతలో కొనసాగుచుండు ఎదుగుదలకుగల అవసరమునకు అన్వయించినా (2 పేతురు 1:5-11), ఈ వాస్తవం మాత్రం నిజం.

హెబ్రీ పత్రిక తొలి పాఠకులు కొట్టుకొనిపోవు అపాయమును తీవ్రంగా ఎదుర్కొన్నారు గనుక వారికి ఒక ప్రత్యేకమైన మందలింపు అవసరమయ్యింది. వారు దానిని పొందారు మరియు, **మీ హృదయములను కఠినపరచుకొనకుడి** అని వారికి తెలియజెప్పబడింది (వచనము 8). మనము కూడ, సువార్త యిచ్చే మందలింపులను తృణీకరించడం ద్వారా మన హృదయములను కఠినపరచుకొనవచ్చు. దేవుని వాక్యమును ఎదిరించడానికి బుద్ధిపూర్వకంగా తమ హృదయములను కఠినపరచుకొనువారిపై మనము అత్యధికంగా జాలిపడాలి.

**అరణ్యములో శోధన దినమందు కోపము పుట్టించినప్పటి వలె** అని గ్రంథకర్త రాస్తున్నాడు (వచనము 8). "అరణ్యములో శోధింపబడిన దినమున రెచ్చగొట్టబడినట్లుగా" అని ఖజీవిలో వ్రాయబడి యున్నది. వివరణాత్మకమైన ఈ నిదర్శనము మెరీబా యొద్ద సంభవించిన సంఘటనలను పరోక్షంగా ప్రస్తావించుచున్నది. ఉదహరించి చెప్పబడిన కీర్తన వాస్తవానికి, "అరణ్యమందు, మెరీబాయొద్ద మీరు కఠినపరచుకొనినట్లు, మస్సా దినమందు మీరు కఠినపరచుకొనినట్లు, మీ హృదయములను కఠినపరచుకొనకుడి" అని చెప్పుచున్నది (కీర్తనలు 95:8). మెరీబా అనేది త్రాగడానికి వారికి నీళ్లు లేనందువలన ఇశ్రాయేలీయులు సణిగిన స్థలమై యున్నది (నిర్గమకాండము 17:1-7). నిర్గమకాండము 17:7లో "మెరీబా" మరియు "మస్సా" అనబడే పేర్లు ఒకే స్థలానికి వర్తింపబడినవి.

ఈ నామముల అనువాదములను ఇచ్చుచుండినప్పుడు, హెబ్రీ పత్రిక గ్రంథకర్త LXX లోని పదసముదాయమును అనుసరించాడు. ఆయన LXX ను ఎడతెరిపిలేకుండా వాడుకున్నాడు, అయితే అప్పుడప్పుడు దానిలోని దండాన్వయమును కూడ వాడుకున్నాడు.

కీర్తనలు 95:8 యొక్క హెబ్రీ మూల గ్రంథ పాఠములోని అక్షరార్థము ఇలా వున్నది, "అరణ్యమందు, మెరీబా దినమందు వలె, మస్సా దినమందు వలె, మీ హృదయములను కఠినపరచుకొనకుడి" LXXలో ఇలా వున్నది, "రెచ్చగొట్టినప్పటివలె, అరణ్యమందు చిరాకు కలిగించిన దినమందు వలె, మీ హృదయములను కఠినపరచుకొనకుడి." "రెచ్చగొట్టడము," లేదా "తిరుగుబాటు," "మెరీబా" అనే మాటకు గ్రీకు పర్యాపదమైన *parapikrasmos* నుంచి అనువదింపబడినవి.[12] ఇదే స్థలమునకు మరొక పేరు, "మస్సా," అనగా "కలహము" అని అర్థం, ఇది "పరీక్ష" అని అర్థమిచ్చు గ్రీకు పదమునకు (*peirasmos*) పర్యాయ పదమై యున్నది.

ఇశ్రాయేలీయులు దేవుని సహనమును వారి అసంతుష్టితో **పరీక్షించి** శోధించిరని రచయిత సెలవిస్తున్నాడు (వచనము 9). వారు ఐగుప్తు దేశంలో ఉన్నప్పుడు దేవుడు చేసిన అద్భుతకార్యములను తమ కళ్ళారా చూచిన తరువాత కూడ, అద్భుతకరంగా ఆయన బండ నుండి ఇచ్చిన నీళ్లను తృప్తిగా త్రాగిన తరువాత కూడ, అరణ్యంలో వారికి ఆకలేసినప్పుడు ఆహారంగా ఆయన సమకూర్చిన పూరేళ్ళను మరియు మన్నాను కడుపునిండా ఆరగించిన తరువాత కూడ, రాత్రివేళ అగ్ని స్తంభంలోను పగటివేళ మేఘ స్తంభంలోను మార్గనిర్దేశకమును పొంది క్షేమంగా ప్రయాణం చేసిన తరువాత కూడ, ఇటువంటి వైఖరిని వారు ఎలా కనుపర్చగలరు? మనము కూడ, దేవుడు తన కనికరమును ప్రదర్శించు అద్భుత కార్యములను వెదకవచ్చు, చూడవచ్చు, అట్లయినప్పటికిని మన ఉదాసీనత మరియు తిరుగుబాటు చేత ఆయన సహనమును పరీక్షించుట ద్వారా ఆయనను దుఃఖపరచవచ్చు.

"నలువది సంవత్సరములు" (వచనము 9), దేవుడు వారిని శిక్షించిన కాలమై యున్నది. అది వాగ్దానము చేయబడిన దేశంలోనికి వారు ప్రవేశించకుండా అరణ్యంలోనే వారిని బలవంతంగా సంచరింపజేసి దేవుడు వారి ప్రయాణాన్ని ఆలస్యం చేసిన కాలమై యుండింది. "నలువది సంవత్సరములు" అని పేర్కొనబడుతున్న దీనిలో మెస్సీయకు సంబంధించిన ఏదైన ఒక సూచన ఉండవచ్చునా? వారి అవిశ్వాసమునుబట్టి ఇశ్రాయేలీయులు అరణ్యములో సంచరిస్తూ గడిపిన కాలము, యేసు క్రీస్తు తృణీకరింపబడి సిలువవేయబడిన సంఘటనకును, యూదు జనాంగము నాశనము చేయబడిన దానికిని మధ్య గడిచిన కాల వ్యవధికి బహుశా సమానాంతరమైనదై యుండవచ్చు.

క్రీ.శ. 70లో యెరూషలేము పతనమయ్యింది, మరియు అనేకులు సంహరింపబడ్డారు. గనుక పాత పద్ధతి నివర్తనమయ్యే చివరి దశలో ఉన్నదనే అంతర్భావాన్ని హెబ్రీ పత్రిక గ్రంథకర్త తెలియజేస్తున్నాడు (8:13 చూడుము). అటుతరువాత, దేవాలయము యిక ఉండదు, బల్యర్పణలు యిక చేయబడవు. నిస్సందేహంగా, గ్రంథకర్త మత్తయి 24, మార్కు 13, మరియు లూకా 21లో వ్రాయబడినట్టుగా ప్రభువు ముందుగానే పలికిన వాక్కుల చేత నడిపింపబడ్డాడు. సంభవింపనై యుండిన విధ్వంసమునకు సంబంధించిన అటుతరువాతి (వ్రాయబడని) ప్రవచనములు పరిశుద్ధులకు తెలియజెప్పబడినవని మాత్రమే మనము భావించుకొనవచ్చు.

**నా మార్గములను తెలిసికొనలేదు** (వచనము 10), అని ప్రభువు సెలవిస్తున్నాడు. వారు దేవుని శక్తిని పలుమార్లు కళ్లారా చూసారు, కాని వారు ఆయన "మార్గములను" అర్థంచేసికొనలేదు (యెషయా 55:9 చూడుము). వాస్తవానికి, కార్యశీలకమైన

మరియు సంపూర్ణ నమ్మకముతో కూడిన విశ్వాసము లేకుండుట దేవునికి హేయమైన సంగతై యున్నదనే సామాన్య సత్యాన్ని ఎరుగకుండుటకే వారు ఎంపికచేసుకున్నారు. అబ్రాహాము "చూడకుండానే" చూచియుండగా (హెబ్రీయులకు 11:13), వీరు దేవుని శక్తి ప్రదర్శింపబడుట చూసారు కాని వారి శుద్ధీకరణము మరియు పరిశుద్ధత విషయంలోని దేవుని చిత్తమును గ్రహించుట అనే అవగాహన చొప్పున "చూడలేదు." దేవుని గూర్చిన జ్ఞానము లేకపోవుట వలన ఇశ్రాయేలీయులు పాపము చేయుచుండిరని ప్రవక్తయైన హోషేయ వారిని ఖండించాడు – తత్ఫలింతగా వారు నాశనము చేయబడుదురని కూడ పలికాడు (హోషేయ 4:1–6).

**వచనము 11.** ఈ వచనంలో "గనుక" అనేక మాట వాడబడుచున్నది. కాబట్టి, "గనుక, దేవుడు 'ప్రమాణము చేసాడని'" మనము చెప్పుకొనవచ్చు. ఇశ్రాయేలీయులు **నా [కనాను దేశ] విశ్రాంతిలో ప్రవేశించరని** ఆయన **కోపముతో ప్రమాణము చేసాడు** (సంఖ్యాకాండము 14:22–30 చూడుము). దేవుడు కోపగించుకున్నప్పుడు ఆయన కోపం న్యాసమ్మతమైనదై యుంటుంది, ఏలయనగా అది భావోద్రేకంతో కూడిన ఆగ్రహం కాదు కాని న్యాయసంబంధమైన ఉగ్రతయై యున్నది. వారు చేసిన పాపమునుబట్టి ఆయన వారిని శిక్షించాడు కాబట్టి, ఆయన తీర్పు న్యాయమైనది, నిష్పాక్షికమైనది, మరియు నీతియుక్తముగా దైవికమైన ప్రమాణం ప్రకారమైనదై యున్నదనే విషయమై మనము నిశ్చయపరులమై యుండవచ్చు. వారు చేసిన పాపము యొక్క పర్యవసానము నొక్కివక్కాణింపబడుతున్నదని వారికి తెలియునట్లు, వారు విశ్రాంతి లోనికి ప్రవేశింపరని ఆయన "ప్రమాణం చేసాడు."

దేవుడు ఇశ్రాయేలీయుల తిరుగుబాటునుబట్టి ఆగ్రహము చెందాడు, ఇది వారు అరణ్యములో సంచరించిన నలువది సంవత్సరముల కాలమందంతటను కొనసాగిందని స్పష్టమవుతుంది.[13] ఒకడు లేదా ఒక జనాంగము పాపము నుంచి తప్పించుకొనడానికి అవకాశముండినప్పుడు సహితం, దేవునికి విరోధముగా తిరుగుబాటు చేయుచు జీవించుచుండు వానిని లేదా ఆ జానంగమునే ఆయన శిక్షించునప్పుడు, ఆయన తప్పుచేస్తున్నాడని ఏ ఒక్కరైనను దేవుని నిందింపజాలరు. ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశంలోని బానిసత్వమునకే వెనుదిరుగాలని కోరుచుండుట కేవలము మూర్ఖత్వమే అయియుండింది, ఏలయనగా వారు అరణ్యములో దేవుని సేవించడానికి సంపూర్ణ స్వేచ్ఛగలవారై యుండిరి. మనము, అబ్రాహాము సంతానము వలె, దేవుని ఆదేశములకు వ్యతిరేకంగా మన హృదయములను కఠినపరచుకొనినట్లయితే, మనము కూడ ఆగ్రహమును రెచ్చగొట్టుదుము గనుక ఆయన తీర్పునకు లోనగుదుము.

ఇశ్రాయేలీయుల వైఫల్యమునకు గల కారణము (3:12–19)

**12సహోదరులారా, జీవముగల దేవుని విడిచిపోవునట్టి విశ్వాసములేని దుష్టహృదయము మీలో ఎవనియందైనను ఒకవేళ ఉండునేమో అని జాగ్రత్తగా చూచుకొనుడి. 13–15నేడు మీరాయన శబ్దమును వినినయెడల, కోపము పుట్టించి నప్పటివలె మీ హృదయములను కఠినపరచుకొనకుడని ఆయన చెప్పెను గనుక, పాపమువలన కలుగు భ్రమచేత మీలో ఎవడును కఠినపరచుకుండునట్లు – నేడు అనబడు సమయముండగానే, ప్రతిదినమును**

**ఒకనికొకడు బుద్ధి చెప్పుకొనుడి. ఏలయనగా మొదటనుండి మనకున్న దృఢ విశ్వాసము
అంతముమట్టుకు గట్టిగా చేపట్టినయెడలనే క్రీస్తులో పాలివారమై యుందుము. 16విని
కోపము పుట్టించినవారెవరు? మోషేచేత నడిపింపబడి ఐగుప్తులో నుండి బయలుదేరి
వచ్చినవారందరే గదా 17ఎవరిమీద నలువది ఏండ్లు ఆయన కోపగించెను? పాపము
చేసినవారి మీదనే గదా? వారి శవములు అరణ్యములో రాలిపోయెను. 18తన విశ్రాంతిలో
ప్రవేశింపరని యెవరిని గూర్చి ప్రమాణము చేసెను? అవిధేయులైనవారినిగూర్చియే గదా
19కాగా అవిశ్వాసముచేతనే వారు ప్రవేశింపలేక పోయిరని గ్రహించుచున్నాము.**

రచయిత తన మందలింపును కొనసాగిస్తూ, ఈ క్రైస్తవులు తమ విశ్వాసము సంపూర్ణ ఆరోగ్యవంతమైనదిగాను, బలమైనదానిగాను కుండునట్లు కాపాడుకొనవలెనని వారిని విన్నవించుకున్నాడు. విశ్వాసములో విఫలులగుట వలన అది నాశనముకు నడిపించునని ఆయన వారిని హెచ్చరించాడు.

హెబ్రీయులకు 3:12–19లోని సందేశమంతటిని నాలుగు చిన్న మందలింపులుగా చేయవచ్చు. తన పాఠకులు పాపము వలన కలుగు ఊహించని ప్రమాదముల నుంచి తప్పించుకొనవలెనని ఆయన వారిని విన్నవించుకొనుచుండెను, ప్రోత్సాహించుచుండెను మరియు ఒప్పించుచుండెను.

**వచనము 12**. **జాగ్రత్తగా** చూచుకొనుడి (*blepō*) అని చెప్పుచున్నాడు. “జాగ్రత్తగా చూచుకొనుడి,” లేదా “జాగ్రత్త!” (NKJV) అని విన్నవించుకొనుట, ఈ పత్రిక వేదాంతశాస్త్ర సంబంధమైన ఒక సంగ్రహ సిద్ధాంతమును మించినదై యున్నదని తెలియజెప్పుచున్నది; ఇదొక అత్యవసర సందేశమై యున్నది. నివేదింపబడిన సిద్ధాంతపరమైన ప్రతి ప్రధానాంశము ఒక మందలింపుతో సమతుల్యం చేయబడింది. ఈ సందర్భంలో విధివాచక రూపము ఈ ఆరోపణము యొక్క కీలకమైన స్వభావమును చూపించుచున్నది.

కీర్తనలు 95:7–11లో (హెబ్రీయులకు 3:7–11లో ఉల్లేఖింపబడినట్లుగా), వాగ్దానము చేయబడిన దేశమును వేగు చూచుటకై వెళ్లినవారు తిరిగి వచ్చిన సందర్భములో కాదేషు–బర్నేయలో సంభవించిన సంఘటనలను (సంఖ్యాకాండము 14:28–30) పరిశుద్ధాత్మ ప్రస్తావించాడు. ఈనాడు మనము జాగరూకతతో ఆలకించుచు అన్వయించుకొనాల్సిన అనేక హెచ్చరికలను మనము ఈ సంఘటనలో చూడగలము. మొదటిది, క్రైస్తవులు స్వధర్మ భ్రష్టత్వం లోనికి జారిపోయే ప్రమాదంలో ఉన్నారు – మనము కృపలో నుంచి పతనము కాగలము. రెండవది, ఈ అపాయం అవిశ్వాసం నుంచి తలెత్తుతుంది. ఒకడు కొన్ని వాస్తవాలను మానసికంగా తృణీకరించుచున్నంత మాత్రాన వాడు స్వధర్మ భ్రష్టుడు కాడు స్పష్టమగుచున్నట్టు, ఒకడు విశ్వాసము యొక్క మౌలికాంశమును కాపాడుకుంటూనే, స్వధర్మ భ్రుష్టుడు కాకుండుటకు చాలినంత బలముగలవాడై యుండకపోవచ్చు.

హెబ్రీ భాషలోని “విశ్వాసము,” దేవుని వాగ్దానముల నెరవేర్పు కొరకై ఎంతో ఆశతో మరియు ఆతురతతో వేచియుండుట అనే అంతర్భావముగల మాటయై యున్నది (హెబ్రీయులకు 11:13). అది ఎంత భారీ ఒత్తిడియైనను, ఈ విశ్వాసము “వెనుక తీయదు,” వెనుదిరుగదు (10:38 చూడుము). దీనిలో హృదయము యొక్క భావోద్రేకములు మరియు మేధావితో సత్యమును అంగీకరించుట కలిసియున్నవి (11:1). 12వ వచనంలో

పేర్కొనబడిన విశ్వాసములేనితనము, విశ్వసించడానికి బుద్ధిపూర్వకంగా నిరాకరించుటను సూచించుచున్నది.[14]

అవిశ్వాసము వలన హృదయ కాఠిన్యము ఏర్పడుతుంది. క్రొత్త నిబంధనలో **హృదయము** అనే పదము మనస్సు లేదా మేధావి మాత్రమేగాక, ఆలోచనలు, చిత్తము, మరియు భావోద్రేకపూరితమైన అనుభూతులు కలిసియున్నదై యున్నది (మత్తయి 22:34-40 చూడుము). హృదయమునకు కావలి యుండవలెనని రచయిత చేయుచున్న విన్నపము, "యేసు మీద లక్ష్యముంచుడి" లేదా, ఆయన గూర్చి తీవ్రంగా యోచించుడి అనే అత్యవసరమైన పిలుపుతో 3:1లో మొదలయ్యింది.

అవిశ్వాసము **దుష్ట హృదయములో** నుంచి వచ్చును. అవిశ్వాసి కేవలము చెడ్డవాడు మాత్రమే కాడు; వాడు "దుష్టుడునై" (*ponēros*) యున్నాడు. ఒకడు దుష్టకార్యములు చేయాలని ఆశిస్తాడు గనుక, వాని హృదయం పాపముతో రోగిష్ఠిదవుతుంది, అందుచేత అవిశ్వాసం అధికమవుతుంది. వాడు చెడ్డవాడుగా పుట్టి, వాని పుట్టుక సంపూర్ణ భ్రష్టత్వములో మొదలయ్యింది గనుక వాడు ఎప్పటికీ అధోగతి పాలవుచున్నందువలన ఇది జరుగడం లేదు. కేల్విన్ వాదము ఇలా చెప్తుతుంది, "మానవుడు ఒక పాపిగా పుట్టాడు గనుక వాడు పాపం చేస్తాడు." ఒకడు వాని అవిశ్వాసము వలన చెడును ఎన్నుకుంటాడు, ఆ మీదట వాడు అదే విశ్వాస రాహిత్యముతో కూడిన వైఖరిగలవాడై యుంటాడు గనుక వాడు మరి ఎక్కువ వాడవుతాడని 12వ వచనం ఘోషించుచున్నది.

ఇదే పరిస్థితి మనలో ఏర్పడకుండునట్లు మనము "జాగ్రత్తగా చూచుకొనవలెనని" హెచ్చరింపబడుచున్నాము. మనకు మనము సహాయము చేసికొనలేని అవిశ్వాసులముగా మనము పుట్టలేదు. క్రైస్తవుడు సహితం, జాగ్రత్తగా ఉండనట్లయితే, ఈ చిత్తవృత్తిని అభివృద్ధి చేసికొనవచ్చు గనుక వాడు **జీవముగల దేవుని విడిచిపోవునట్టి** హృదయంగలవాడు కావచ్చు. "విడిచిపోవునట్టి" అని అనువదింపబడిన ఇదే గ్రీకు పదము రోమీయులకు 11:20, 23లో ప్రయోగింపబడి యున్నది, అచ్చట పౌలు ఇశ్రాయేలీయుల స్వధర్మ భ్రష్టత్వము మరియు విశ్వసించుటకు వారు తృణీకరించిన విషయాన్ని సూచించాడు.

**వచనములు 13-15.** విడిచిపోవునట్టి ప్రమాదకరమైన అంతము నుంచి తప్పించుకొనుటకుగాను, క్రైస్తవులు **ప్రతి దినమును ఒకనికొకడు బుద్ధిచెప్పుకొనవలెను**. ఈ వచనములు హెబ్రీయులకు 10:24-25ను గూర్చిన ఒక వ్యాఖ్యానముగా పనికివచ్చుచున్నవి. కొట్టుకొనిపోవుటకు అవకాశముగలవారికి అచ్చట చర్చింపబడిన ప్రోత్సాహము ప్రతి దినము ఆవశ్యకమై యున్నది, కాని అది నేడు మనకందరికి కూడ సహాయకరంగా ఉంటుంది. మనకు తరుణము లభించిన కొలది మనము ఒకనినొకరము ప్రోత్సాహించుకొనుచుండవలెను, ఏలయనగా ఈ విధంగా చేసినప్పుడు, మనము నమ్మదగినవారముగా నిలిచియుండటానికి ఒకరికొకరము తోడ్పడుచుందుము. మనము తరువాత చూడబోతున్నట్టుగా, హెబ్రీయులకు 10:24-25, "ఇతోధికంగా కూడుకొనడానికి ప్రోత్సాహించుడి" అనే అర్థం కంటే విశేషంగా, "ఇతోధికంగా ప్రోత్సాహించుకొనగలుగునట్లు కూడుకొనుడి" అనే అర్థం సముచితమై యుంటుంది.

అపాయం అధికంగా తీవ్రతరమగుచున్న కొలది, ప్రోత్సాహము కూడ తీవ్రతరంగా అందించబడాలి. **నేడు అను సమయముండగానే** అనే మాటల ద్వారా దీని అత్యావశ్యకత

ఉద్ఘాటింపబడుచున్నది. ఒక ఆత్మ యొక్క విధవిధానం నీవు ఈనాడు చేసే పనులపై ఆధారపడి యుండవచ్చు. యూదులైన క్రైస్తవులపై విశ్వాసమునకు వెలుపల ఉండిన యూదేతరుల చేత మోపబడుచుండిన ఒత్తిడి, ఆశపెట్టి ఆకర్షించుచుండినదై యుండవచ్చు, వారు క్రీస్తును విడిచిపెట్టి మరలా యూదా మతమును స్వీకరించునట్లు శోధించుచుండినదై యుండవచ్చు.

కాబట్టి, పౌలు గలతీయులకు 6:1, 2లో విన్నవించుకొనినట్టుగా, మనము "ఒకని భారముల నొకడు భరించి, యీలాగు క్రీస్తు నియమమును పూర్తిగా నెరవేర్చవలసినవారమై" యున్నాము. తప్పు చేసెడి సహోదరుని పునఃరుద్ధరించడం ద్వారా మనము వాస్తవానికి "మరణము నుండి వాని ఆత్మను రక్షిందుమని" యాకోబు మనకు జ్ఞాపకం చేస్తున్నాడు (యాకోబు 5:19, 20), అనగా మనము వాని భౌతిక ప్రాణమును సమాధిలో నుంచి కాపాడుచున్నామనే అర్థమునియ్యడం లేదని నిశ్చయంగా అర్థమవుతుంది. విశేషంగా, నిత్య నాశనమునకు లోనగు మరణము గూర్చి గ్రంథకర్త మాటలాడుచుండెను. ఈ విధంగా ఒకరికొకరము సహాయం చేసికొనడంలో మనము విఫలులమైనట్లయితే, క్రీస్తునందలి ఒక సహోదరుడు **పాపము వలన కలుగు భ్రమచేత కఠినపరచబడవచ్చు.**

పాపము మోసకరమైనది ఎందుకనగా అది మనకు ఆహ్లాదమును కలిగించునదిగా ఆకర్షిణీయమైన మారువేషంలో మనలను దర్శిస్తుంది. పాపము, అది సమకూర్చ గలిగినదాని కంటె ఎంతో ఎక్కువ సమకూర్చగలదను వాగ్దానము చేయుటకు సామర్థ్యముగలదై యున్నది. త్రాగుబోతు, హానిచేసే మరియు ఆరోగ్యమును పాడుచేసే దురలవాట్లకు బానిసయైనవాడు, లేదా ఆషామాషిగా అహ్లాదాన్ని అన్వేషించేవానిలో, అతిలాలసత్వమైన వాని కార్యకలాముల యొక్క పర్యవసానముల గూర్చి జాగ్రత్తగా ఆలోచించడానికి ఏ మాత్రమును సమయం తీసికొననివానిలో, ఈ విషయం సుస్పష్టంగా రుజువవుతుంది. క్రీస్తునకు వెలుపల చిరకాలము నిలిచియుండు ఆహ్లాదమేదియును లేదు. పాపము వలన వచ్చు జీతం మరణం మాత్రమేగాక, వాడు చనువిచ్చిన దులవాట్లకు జీవితాంతం బానిసయగును.

12వ వచనంలో చూపింపబడుతున్న అపాయం "జీవముగల దేవుని విడిచిపోవుట" గూర్చినదై యున్నది. క్రీస్తు మరియు ఆయన అపొస్తలులు సమర్థనీయమైనవని ప్రతిపాదించిన సూత్రములను విడిచిపెట్టుట, క్రీస్తును విడిచిపెట్టుట మాత్రమేగాక, దేవుని నుంచి దూరంగా వెళ్లిపోవుటయై యున్నది. కాబట్టి క్రీస్తునందలి ఒకని జీవితం, దైవభక్తిగల జీవిత విధానమునకు అవసరమైన విషయముల గూర్చి వాడు విశ్వసించు వివరంతో ముడిపెట్టబడినదై యున్నది. నానావిధమైన వారి "అపవిత్రతను అత్యాశతో జరిగించుటకు తమ్మునుతామే కాముకత్వమునకు అప్పగించుకొనినవారికి" పౌలు, "మీరాలాగు క్రీస్తును నేర్చుకొన్నవారుకారని" చెప్పుచున్నాడు (ఎఫెసీయులకు 4:19-21). ఒకడు "క్రీస్తును నేర్చుకున్నప్పుడు," వాడు ఎలా జీవించాలో నేర్చుకుంటాడు గనుక వాడు తనను తాను కాముకత్వమునకు అప్పగించుకొనడు, ఈ విషయం ఎఫెసీయులకు 4వ అధ్యాయం యొక్క సందర్భం ద్వారా రుజువవుతుంది. ఈ విధంగా మనము క్రీస్తు గూర్చి నేర్చుకొనునది మన జీవిత విధానమును నిర్ధరిస్తుంది.

"నీవు ఏంచేస్తున్నావన్నది కాదు, కాని సామాన్యంగా నీవు క్రీస్తుతో కలిగియున్న సంబంధమే ప్రాముఖ్యమైన విషయమై యున్నదని" ఒకరన్నారు; "నీవు యేసుతో కూడ వ్యక్తిగత సంబంధం కలిగియున్నంత వరకు నీ క్రియలు ముఖ్యం కాదు"; లేదా "నీవు

ఏంచేస్తున్నావన్నది కాదు, కాని నీవేమై యున్నావో అన్నదే ముఖ్యం." మన నోటి మాటలు మన అంతరంగమందలి అసలు వ్యక్తిని రుజువుచేయు రీతినే, మనము చేసేది మన హృదయంలో ఉన్న దానిని సూచించు శక్తిమంతమైన సూచనయై యున్నది. ఈ విధంగా, మనము పలికే "వ్యర్థమైన ప్రతి మాటను గూర్చి" "లెక్క చెప్పవలసిన" అవసరమేమిటో (మత్తయి 12:36, 37) ఇది వివరించుచున్నది. మనము ఏమి చేయుదుమో అదే అయియుందుము; క్రీస్తునకు విరోధమైనదై యున్నదానిని మనము అభ్యసించినట్లయితే, మనము ఆయనను విడిచిపెట్టినవారమై, జీవముగల దేవుని నుంచి దూరంగా వెళ్లిపోయినవారమవుదుమని మనము అధ్యయనము చేయుచున్న వాక్యభాగము చెప్పుచున్నది. ఒకడు ఏమై యున్నడో, తాను చేసే పనుల నుంచి వాడు దానిని వేరుచేసికొనజాలడు. ఈ విధమైన కల్పనాశక్తిగల ఆలోచనా ధోరణి తెలివిగలదై యున్నట్టు అగుపిస్తుంది కాని దీనిలో బైబిలు సంబంధమైన సారమేమియు లేదు. "క్రీస్తును ఎరిగియుండియు" (2 కొరింథీయులకు 5:16), మన జీవిత విధానము గూర్చి ఆయన చేసిన బోధలను ఎరుగుట నుంచి మనము దానిని వేరుచేయజాలము.

ఇంత వరకు హెబ్రీ పత్రికలోని రెండు హెచ్చరికల గూర్చి తెలిసికొన్నాము. మొదటిది, కొట్టుకొనిపోవుటలో గల అపాయమును మనము గమనించాము, ఇది ఉదాసీనతను సూచించుచున్నది (2:1–4). అల్పవిశ్వాసం మరియు తత్ఫలితంగా తలెత్తు అవిధేయత, రెండవ అపాయమై యున్నది (3:12, 13).[15] హెబ్రీయుల పితరులు మున్ముముందుండిన వ్యతిరేకత గూర్చి అతిశయోక్తులు పలికారు గనుక వారికి స్పష్టంగా అందుబాటులో ఉండిన దేవుని శక్తిని వారు అలక్ష్యంచేసారు. ఇలా చేయడం వలన, వారు వాగ్దానము చేయబడిన ప్రతిఫలమును కోల్పోయారు, వారి అవిశ్వాసం వారిని అవిధేయతకు నడిపించింది, తత్ఫలితంగా వారి నాశనమును వారే కొనితెచ్చుకున్నారు.

**క్రీస్తులో పాలివారముగా**, మన విశ్వాసమును నిశ్చలముగా పట్టుకొనుట ద్వారా మనము వాస్తవంగా "క్రీస్తులో పాలు పంచుకొనగలము" (NRSV; ISV). పరిశుద్ధులముగా, బాప్తిస్మమందు ఆయనతో ఏకమై (రోమీయులకు 6:3), రక్షకునితో మనము ఆత్మసంబంధంగా ఐక్యపరచబడి యున్నాము. ఆయన రాజ్య సంబంధమైన గొప్ప ఆశీర్వాదములలో మనము క్రీస్తుతో కూడ పాలుపంచుకొనువారమవుదుము, ఆయన రాజ్యము నిశ్చలమైనది (హెబ్రీయులకు 12:28–29). మనము ఈ లక్ష్యమును సాధించినట్లయితే, ఏక భావము, ఏక మనస్సు మరియు ఏక తాత్పర్యముతో మాటలాడుచు ఆత్మసంబంధంగా ఏకమై యుండవలెనని 1 కొరింథీయులకు 1:10లో ఇయ్యబడిన ఆజ్ఞకు మనము లోబడినవారమవుదుము.

యేసు తన అపొస్తలులు మరియు మన నిమిత్తము చేసిన ప్రార్థనలో, క్రైస్తవులు "మన యందు," అనగా దేవునిలోను మరియు క్రీస్తులోను ఏకమై యుండవలెనని ఒక లక్ష్యమును ఆయన వ్యక్తం చేసాడు (యోహాను 17:20–21). సంఘము లేఖనముల యెడల ప్రదర్శించుచున్న వైఖరి సరైనదిగా లేదనే విషయాన్ని మతసంబంధమైన ప్రపంచంలోని విభజనలు రుజువుచేస్తున్నాయని అనేకులు భావించుచున్నారు. సిద్ధాంతపరమైన భేదాలను పక్కనబెట్టి, "చిన్న చిన్న విషయాలను" పట్టించుకొనక, మనం ఏకం కావాలనే దృష్టికోణాన్ని వారు సమర్థించుచున్నారు. యేసు తన ప్రార్థనలో కళ్లకుకట్టినట్టుగా తాను చూచిన ఐకమత్యం

ఇటువంటిదేనా? విభజనలనేవి సర్వసాధారణంగా బైబిలునకు అదనంగా చేర్చబడుతున్న విషయాలనుబట్టి ఏర్పడుతున్నాయి. బైబిలును మాత్రమే ఆధారంచేసుకొని, మనము ఐక్యము కాగలము మరియు క్రీస్తునందు సంపూర్ణంగా పాలివారమై యుండగలము.

ఈనాడు మనము యింకను పరీక్షింపబడుతున్న స్థితిలోనే ఉన్నాము. చిట్టచివరకు మనము "క్రీస్తులో పాలివారమై యుండుట" అనే దానంతటిని కలిగియుందుమనే విషయాన్ని మనము రూఢిపర్చుకోడానికి, మనము **గట్టిగా చేపట్టవలెను**. సువార్త యందే నిలియుండి, సువార్తను గట్టిగా పట్టుకొని, సువార్తను నిరర్థకంగా విశ్వసించనివారిని, సువార్త రక్షించుననే హామీని పౌలు ఇచ్చుచున్నాడు (1 కొరింథీయులకు 15:1, 2). "విశ్వాసము వ్యర్థమైతే" అనగా, విశ్వాసమును విడిచిపెట్టుట లేదా దానిని అంతము మట్టుకు గట్టిగా పట్టుకొనకుండుట అని అర్థం. అలక్ష్యము లేదా అవిధేయత వలన క్రీస్తుతో మనకుండు ఐక్యతను మనము కోల్పోవచ్చు (2:1; 3:12, 13 చూడుము). మనము "గట్టిగా చేపట్టవలెను" లేదంటే మనము మన మకుటమును కోల్పోదుము (ప్రకటన 3:11), అనగా మన మకుటమును ఎవరో ఒకరు అపహరింపవచ్చునని అర్థమవుతుంది.

మనము "గట్టిగా చేపట్టవలసినది" ఏమైయున్నది? అది కేవలము మన విశ్వాసమును ఒప్పుకొనుటయే కాదు - ఒకడు యాథార్థమైన భక్తి లేకుండానే వాని విశ్వాసమును కనుపర్చవచ్చు. అదొక వర్గము విషయంలో ఒకడు కలిగియుండు అత్యాసక్తి కాదు. ఒకడు ఇటువంటి అత్యాసక్తిని ఒక పరిసయ్యుని వలె ప్రదర్శించవచ్చు, క్రీస్తు మరియు ఆయన సంఘము యొక్క మేలును మరచి, తన సొంత హోదా గూర్చి మాత్రమే ఆందోళన చెందవచ్చు. అది కేవలము నిజాయితీయే కాదు, ఏలయనగా ఒకడు వ్యాపార దృక్పథంతో నిజాయితీపరుడై యుండవచ్చు కాని ప్రభువు నిమిత్తము ప్రతిష్టించుకొన్నవాడై యుండకపోవచ్చు. తీర్పు దినాన కొందరు ప్రభువుతో వాదించడానికి ప్రయత్నించవచ్చు ఎందుకనగా దేవుని చిత్తమునకు వారిని అవిధేయులనుగా చేసిన అబద్ధ నమ్మకముల విషయంలో వారు చిత్తశుద్ధిగలవారై యుండిరి, అయితే ప్రభువు, "నేను మిమ్మును ఎన్నడును ఎరుగను" అని వారితో చెప్పును (మత్తయి 7:21-23).

క్రైస్తవులు తమ హృదయములను కాపాడుకొను నిమిత్తం మరియు క్రీస్తు యెడల గల ప్రేమలోను, దేవునితో గల సత్సంబంధములోను, జాగ్రత్తతో బైబిలును అధ్యయనము చేయుచుండుటలోను పట్టుదలగలవారై యుండవలెను. మనము మన భావోద్రేకములను అదుపులో ఉంచుకుంటూ, దైవారాధనలకు క్రమము తప్పక హాజరగురుంచువలెను. మన అంతరంగ పురుషునికి సంబంధించిన కర్తవ్యములను, అంతేగాక ప్రజాహిత సంబంధమైన విధులను సక్రమంగా నిర్వర్తించుటలో మనము పట్టుదలతో కొనసాగుచుండవలెను. ఐహిక లాభ పరాయణతను, నీతిబాహ్యమును, మరియు దగాకోరుతనము నుంచి మనము తొలగవలెనని మనము ఉపదేశింపబడి యున్నది. "పొడుగుగా నున్న పొట్టివాడు" అనే వాడు ఎలా ఉండజాలడో అలాగే, "ఐహిక లాభ పరాయణుడైన క్రైస్తవుడు" ఉండజాలడు. ఒకడు అరిమతయియ యోసేపు వలె, "రహస్య శిష్యుడై" యుండవచ్చును (యోహాను 19:38), కాని ఎంతో ఎక్కువ కాలం అలా ఉండజాలడు.

మన పట్టుదల "నేడు" (వచనము 13) అని పిలువబడు కాలము ఉన్నంత వరకు, అనగా ఈ జీవిమున్నంత వరకు (**అంతము మట్టుకు**; వచనములు 13-15) కొనసాగుచునే

యుండవలెను. కనికరముతో కూడిన దేవుని తలుపులు అంత(ము) వరకు తెరువబడే ఉంటాయి. మన హృదయములు కఠినమగుట లేదా ఉదాసీనముగలవై యుండుటను నిరోధించడానికి మనము అనునిత్యము ప్రయాసపడుచుండవలెను. అరణ్యములో ఇశ్రాయేలీయులకు సంభవించిన విషయాలకు మనము ఆమడ దూరములో ఉండవలెను (వచనము 16 చూడుము).

**వచనములు 16, 17.** అంతము వరకు నమ్మకముగా నిలిచియుండకుండా, దేవుని ఉగ్రత్త నుంచి ఏ ఒక్కరును తప్పించుకొనలేరనే విషయాన్ని హెబ్రీ క్రైస్తవులు తెలిసికొనవలెనని రచియిత ఆశించుచుండెను. దీనిని రుజువు చేయడానికి, **అరణ్యములో రాలిపోయిన వారి గూర్చి** ఆయన వారికి జ్ఞాపకం చేసాడు.

వారి యెడల దేవుడు ఇన్ని మేలైన **అద్భుతకార్యములు** చేసిన తరువాత కూడ ఇశ్రాయేలీయులు దేవునికి **కోపము పుట్టించుట** ఎంత విషాదాంతమైన విషయమై యుండింది కదా! వారిలో అనేకులు నశించారు – ఒక అంచనా మేరకు, బహుశా 90 నశించి యుంటారు![16]

**ఎవరి మీద ... ఆయన కోపగించెను**? ఎప్పటి వలెనే, పాపము చేయువారి విషయంలో దేవుడు దుఃఖిస్తాడు. అరణ్యములో మరణమునకు గురైనవారు అమాయకులైన పిన్నలు కాదు; వాగ్దానము చేయబడిన దేశములోనికి ప్రవేశించడానికి వారు అనుమతింపబడ్డారు. విశేషంగా, తమ అసంతుష్టిని వెల్లడించుచుండిన వారి పట్ల, దుర్నీతిపరులైనవారి యెడల, **పాపము చేసి** చివరకు నశించినవారి మీద దేవుని కోపము మండింది (1 కొరింథీయులకు 10:6–13). దేవుని ప్రేమపూర్వకమైన నడిపింపు గూర్చి యింకా ఎక్కువగా తెలిసికోడానికి వారికి ఎన్నో అవకాశములుండినవి, కాని వారు తెలిసికొనలేదు. వారి అవిధేయత మూలాన, వారి శవములు అరణ్యములో రాలిపోయెను (సంఖ్యాకాండము 14:22–29).

మన పరలోకపు తండ్రికి విచారము కలిగించుట లేదా కోపము పుట్టించుట ఒక విషాదకరమైన విషయమై యున్నది గనుక మనము దీని పర్యవసానముగా బహు మూల్యము చెల్లింపవలసి యుంటుంది. మనము పాపము చేయుట ద్వారా పరిశుద్ధాత్మను సహితము దుఃఖపరచవచ్చును (ఎఫెసీయులకు 4:30 చూడుము). పన్నెండు మంది వేగులవారిలో పది మంది వేగులవారు మరణించినట్లే (సంఖ్యాకాండము 14:36–38), అల్పవిశ్వాసులైన ఇశ్రాయేలీయులు తక్షణమే మరణించుటకు అర్హులై యుండిరి, కాని వారు అరణ్యములో సంచరించిన **నలువది సంవత్సరముల కాలములో** ఇశ్రాయేలీయులలో కొందరు సహజంగా మరణించుటునట్లు దేవుడు అనుమతించాడు. వారి శీఘ్ర నాశనమును నిరోధించినది మోషే చేసిన ప్రార్థనయే (సంఖ్యాకాండము 14:13–19). ఇశ్రాయేలీయులు చేసిన అజాగ్రత్తతో కూడిన మహాపరాధముల నుంచి మనము ఎంతో నేర్చుకొనవలసి యున్నది.

**వచనములు 18, 19.** 18వ వచనం మరొక పర్యాయం కీర్తనలు 95:11ను సూచించుచున్నది, ఇవే మాటలు 3:11లో ఉల్లేఖింపబడినవి. ద్వితీయోపదేశకాండము 1:34, 35 ప్రకారం, ఇశ్రాయేలీయులు కనాను దేశములో **ప్రవేశించరని** దేవుడు ప్రమాణము చేసాడు. ఇశ్రాయేలీయులను కనాను దేశమునకు వెలుపటనే ఉంచిన ఇదే పాపము – నమ్మకముంచని విశ్వాసము – మనము పరలోకములో ప్రవేశించకుండా దానికి వెలుపలనే ఉంచగలదు. ఇశ్రాయేలీయలు ఐగుప్తు దేశములో ఉన్నప్పుడు చేయబడిన

అద్భుతకార్యములు మరియు ఆ మీదట అరణ్యములో సంచరించుచుండినప్పుడు వారనుభవించిన గొప్ప అనుభవములు వారు యొర్దాను నది దాటక మునుపు మరణ శిక్ష నుంచి వారిని ఆపలేకపోయాయి. అదే విధంగా, నాకు గొప్ప "అనుభవమున్నదని" స్వాధికారంతో చెప్పుకొనువాడు, దేవుని ఆజ్ఞలకు విధేయతతో లోబడితేతప్ప, వానికి పరలోక ప్రవేశము గూర్చిన హామీ ఏమీ లేదు.

దేవుడు మరియు ఆయన మంచితనము నందలి అల్పవిశ్వాసము, హెబ్రీ పత్రికలో సంబోధింపబడిన సమస్యకు గల మూల కారణమై యుండింది. మనము ప్రస్తుత జీవితంలో ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు, నమ్మకము లేకపోవుట హేతువై యుంటున్నది. "ఒకడు దేవుని యందలి నమ్మకమును కోల్పోయినప్పుడు, వాడు సుడిగుండాలు, శిలలు, మరియు దొంగ ఊబిలతో నిండినదై, జీవిత నావను సురక్షతంగా పదిలపరచు లంగరును కనుగొనడం *అసాధ్యమైనదై యుండు* తీరములేని సముద్రము చెంత ఉన్నాడు."[17] మన చుట్టూర ఉన్నవారు కలతచెందవచ్చు, కాని మనము సుస్థిరమైన విశ్వాసముతో ప్రశాంతముగా నిలిచియుండగలము.

ప్రాచీన ఇశ్రాయేలీయులు దేవుని **విశ్రాంతిలో** ప్రవేశింపకపోవుట, వారు దేవుని మంచితనము పట్ల ప్రదర్శించిన మూర్ఖపు అపనమ్మకమునకు ఫలితమై యుండింది (వచనము 18). ఇది వారి విషయంలో, వారు యిక మీదట ఎన్నటికిని కనాను దేశమును చూడరను అర్థము నిచ్చినది. మన విషయంలో, దీని అన్వయము మనము పరలోకములో, మన అంత్య విశ్రాంతిలో ప్రవేశించమనుటకు సంబంధించినదై యున్నది. దేవుని వాక్యము యొక్క నిరపేక్షమైన సత్యవాదిత్వమును మనము సందేహించకూడదు. **కాగా ... అని గ్రహించుచున్నాము** అనే పదజాలమును ప్రయోగింపబడుట ద్వారా (వచనము 19), ఆయన యొక్క సహేతుకవాదము స్వయంవిదితమై యుంటుందని రచయిత భావించాడనే విషయం స్పష్టంగా తెలియుచున్నది.[18]

18వ వచనంలోని **అవిధేయులైనవారు** అనే మాట 19వ వచనంలోని **అవిశ్వాసము చేతనే** అనే మాటలకు సమానమైనదై యున్నది. క్రొత్త నిబంధన తరచుగా విధేయతను విశ్వాసముతోను, అవిధేయతను అవిశ్వాసముతోను సమానమైనదానిగా చేస్తుంది. యోహాను 3:36లోని "విశ్వాసముంచువాడే" అను మాట, "విధేయుడు కానివాడే" అను మాటకు విరుద్ధమైన ప్రతిపాదనగా చేయుచున్నది.[19] కాబట్టి మనము "ఆయన విశ్రాంతిలో" ప్రవేశించునట్లు, విధేయులమై, సంపూర్ణ విశ్వాసముగలవారమై యుండుటకే ప్రయాసపడుచుందము.

## అన్వయము

### "పరలోకసంబంధమైన పిలుపు" (3:1)

సువార్త ద్వారా మనకు పిలుపు ఇవ్వబడింది, గనుక దాని ద్వారానే మనము "మన ప్రభువైన యేసు క్రీస్తు యొక్క మహిమను" (2 థెస్సలొనీకయులకు 2:13, 14) పొందుదుము. మండుచున్న పొద యొద్ద మోషే దేవుని నుంచి సూటియైన పిలుపును అందుకున్నాడు (నిర్గమకాండము 3:1–6), కాని మనము ఇవ్విధమైన సూటియైన

పిలుపు కొరకు ఎదురుచూడ నవసరం లేదు. లేఖనములు లిఖింపబడుట పూర్తి కావడంతో, అద్భుతకార్యములతో కూడిన ప్రత్యక్షతా యుగము అంతమయ్యింది. బైబిలు మన సమస్త అవసరములను సమకూర్చుతుంది గనుక ప్రబోధించడానికి సంబంధించిన ప్రతి సత్కార్యమునకు అది "దైవజనున్ని" సన్నద్ధం చేస్తుంది (2 తిమోతి 3:16, 17).

సువార్తను విని, దాని యందు లక్ష్యముంచి, దానికి లోబడినప్పుడు, విశ్వాసము ద్వారా రక్షణ కలుగజేసేది అదే (రోమీయులకు 10:17). మనము "పిలువబడిన పిలుపునకు తగినట్లుగా" జీవించవలసినవారమై యున్నాము (ఎఫెసీయులకు 4:1). సువార్తకు తగినట్టుగా జీవించడానికి విఫలులడగువాడు "అయోగ్యమైన రీతిలో" జీవించుచున్నాడని అర్థం. పరలోకమందున్న ప్రభువు నుంచి మనకు సువార్త వచ్చింది, గనుక ఈ అవగాహన చొప్పున మనము "పరలోక సంబంధమైన" పిలుపును అందుకున్నాము. ఏది ఏమైనా, ఈ రోజుల్లో ఏ ఒక్కరును పరిశుద్ధాత్మ, తండ్రియైన దేవుడు, లేదా యేసు క్రీస్తు నుంచి సూటియైన పిలుపును పొందదు. మనకు అవసరమైనయున్న హెచ్చరికలు మరియు మందలింపులన్నీ లేఖనములలో పొందుపర్చబడి యున్నవి, గనుక మనము వాటిని పాటించవలెను. దేవుని వాక్యము అలక్ష్యము చేయుట అనగా, దేవుని పిలుపును పెడచెవినిబెట్టుటయే అవుతుంది.

**మరణము వరకు గల నమ్మకము (3:1)**

క్రైస్తవులు హింసింపబడుచుండిన రోజుల్లో, *Kurios Kaisar* ("ప్రభువైన కైసరు"ను) అంగీకరించువారికి విడుదల నిచ్చుట, రోమా సామ్రాజ్యములో సర్వసాధారణమైన సంగతై యుండింది. అన్యమతారాధికుడైన ఒక యాజకుడు, కొందరిని వారి నాశనమునకు తీసికొనిపోవుచుండు శకటం ప్రక్కలో నడిచివెళ్లుచు, "అయ్యా, సుగంధద్రవ్య ధూపం కొంచెం తీసికొని, కైసరును నీ ప్రభువుగా హత్తుకొనుచున్నావని ప్రమాణం చేయు, అప్పుడు నీకు విడుదల కలుగుతుందని" చెప్పుచుండవచ్చు. అప్పుడు అనేకులు, "*Kurios Christos* (క్రీస్తే మా ప్రభువు)" అని బదులు పలుకుచుండెడివారు. స్పష్టంగా అల్పమైనదై యున్న ఇట్టి అభ్యాసమునకు లొంగిపోవాలని ఎదురయ్యే శోధన, బహు బ్రహ్మాండమైనదై ఉండియుండవచ్చు. "నేను నా నోటితో కైసరును అంగీకరించుచున్నప్పటికిని, ప్రభువైన యేసు మాత్రమే నాకు 'నాయకుడని' నేను నా హృదయపూర్వకంగా విశ్వసించుచున్నాను గనుక, దానిలో తప్పేముందని" ఒకడు వాదించవచ్చు. ఇందుకు పరస్పరం విరుద్ధంగా, విశ్వాసము లేదా మన ఒప్పుకోలు యథార్థమైనదై ఉండాలంటే, బహ్య అంగీకారము మరియు హృదయాంతరంగములో ఉన్న విషయం సమానంగా సరిపడుచున్నవై యుండవలెను.

యూదులైన పరిశుద్ధులు, "పరిశుద్ధులైన సహోదరులు" అని మందలింపబడినవారు, యూదు మతమునకు వెనుదిరుగాలని ఇదే విధమైన గొప్ప ఒత్తిడిచేయబడ్డారు. వారికి కూడ బహుశా ఇదే విధమైన అత్యాశ చూపింపబడియుండవచ్చు. కనీసం, వారి ప్రాణాలు ఆపదలో చిక్కుకొని పోయాయని వారు తెలిసికొని యుంటారు. గనుక యేసు, "మనము ఒప్పుకొనిన దానికి ప్రధాన యాజకుడైనవాడు," ఆయన ఎవరై యుండిన విషయాన్ని అంగీకరించినందుకు మరణించాడని రచయిత వారికి గుర్తుచేస్తున్నాడు. నిశ్చయంగా, వారు ఆయన మాదిరిని అనుసరించునట్లు – అవసరమైతే, మరణమగునంత వరకు అనుసరించునట్లు – ఇది వారిని బహుగా ప్రోత్సహించి యుంటుంది.

నిజం చెప్పాల్సివుంటే, వారు క్రీస్తు యెడల నమ్మకమైనవారుగా నిలిచియుండనట్లయితే, అంత కంటే గొప్ప మరణాపాయంలో పడినవారవుతారు! త్వరలో సంభవింపనై యుండిన సంఘటనల గూర్చి యేసు వారికి ముందుగానే తెలియజెప్పాడు. క్రీ.శ. 66లో ఆరంభమైన తిరుగుబాటు తదనంతరము, రోమా ప్రభుత్వ సైన్యము యెరూషలేమును సమీపించినప్పుడు మత్తయి 24, మార్కు 13, మరియు లూకా 21లోని సూచనలు సంభవించడం మొదలయ్యింది. భక్తిపరులైన యూదులు పట్టణములోనే లేదా పట్టణమునకు సమీపములోనే నిలిచియుండేవారు, రోమీయుల సైన్యము యెరూషలేమునకు సమీపంలో అగుపించుట దేవుని విడుదలకు ఒక సూచనయై యుండిందని అనుకొనుచుండేవారు. విశ్వాసనీయులై యుండిన క్రైస్తవులు ఇందుకు వ్యతిరేకమైన విషయాన్ని ఎరిగియుండిరి. "ఏర్పరచబడిన వారి నిమిత్తము ఆ దినములు తక్కువ చేయబడునని" యేసు సెలవిచ్చాడు (మత్తయి 24:22). రోమీయుల దాడి కొంత కాలము ఆగిపోవుట వారు పట్టణంలో నుంచి అది నాశనము చేయబడక మునుపే పారిపోవుటకు వారికి ఒక అవకాశము నిచ్చినది.

అవకాశాలు వస్తుంటాయి, పోతుంటాయి. ప్రభువు తిరిగి వచ్చినప్పుడు మనము నమ్మదగనివారమై యున్నామని కనుగొనబడినట్లయితే, విమోచింపబడినవారి మందలోనికి తిరిగి ప్రవేశించి వారితో కూడ మహిమలోనికి కొనిపోబడుటకు అప్పటికే అది ఎంతో ఆలస్యమైనదవుతుంది. ప్రాచీన పద్ధతిలో ఉండిన మంచిదేదైనను, అది క్రీస్తుకే అరోపింపబడాలి, కాని మోషేకు కాదని యెరూషలేము పట్టణములో నుంచి పారిపోయిన క్రైస్తవులకు జ్ఞాపకంచేయాల్సిన అవసరం ఏర్పడింది.

**"తన్ను నియమించిన వారికి" (3:2)**

"నియమించిన" (*poieō*) అనే పదము "చేయుటకు" అని అర్థమీయవచ్చు. ఏరియనులు, నాలుగవ శతాబ్దమునాటి ఒక తెగవారు, ఈ మాటను కైవశంచేసుకొని దానిని "చేయబడింది" అని అనువదించారు గనుక, యేసు "చేయబడిన" లేదా "సృజింపబడిన" వాడైనయున్నాడు కాని నిత్యత్వంలో తండ్రితో కూడ సహజీవనం చేయలేదని స్వాధికారంతో చెప్పారు. ఇది ఎక్కువగా అక్షరార్థమై యున్నట్టు అగుపిస్తుంది. ప్రాచీన కాలం నాటి వ్యాఖ్యానకర్తలు ఈ వాంగ్మూలమును క్రీస్తు యొక్క నిత్య దేవత్వమునకు కాదు, కాని ఆయన యొక్క మానవ సంబంధమైన కోణమునకు సరిగా అన్వయించారు (యోహాను 1:1–3 చూడుము). యేసు సమస్తము సృష్టింపబడిన క్రమములో పాల్గొన్నాడు గనుక (యోహాను 1:3), తానే సృజింపబడినవాడు కాదని స్పష్టంమవుతుంది. Socinius, యేసు యొక్క సంపూర్ణ దేవత్వమును అంగీకరించని పదహారవ శతాబ్దమునాటి ఒక తత్వవేత్త యొక్క ఉపదేశము తప్పు అని ఇది ప్రతివాదంతో దానిని ఖండిస్తుంది. యేసు సృజింపబడినవాడై యుండెను, గనుక ఆయన ఎల్లప్పుడు తండ్రికి క్రింద ఉన్నవాడుగా ఆయనకు లోబడుచుండెననే ఏరియనుల ఉపదేశమును కూడ ఈ బోధ వ్యతిరేకిస్తుంది.

సహజంగానే, క్రీస్తు కొరకు ఒక శరీరము "సిద్ధపరచబడి యుండింది," లేదంటే మానవులమైన పాపముల కోసం ఆయన మరణించేవాడు కాడు (హెబ్రీయులకు 10:5). దేవ కుమారుడు మరణమునకు లోనగు రూపములో ఈ లోకమునకు వచ్చియుండనట్లయితే, ఆయన మన కోసం మరణించి యుండడు. ఇందు మూలముననే, ఆయన మనతో కూడ

పాలివాడగుననే విషయాన్ని మనము తెలిసికొనునట్లు ఆయన మన సమస్త బాధలను మరియు శ్రమలను భరించగలిగాడు (2:14-15). మనము "ఆయన పరిశుద్ధతలో సహితం పాలు పంచుకొనుచున్నాము" (12:10).

**"ప్రతి యిల్లును ఎవడైన ఒకని చేత కట్టబడును" (3:3-4)**

మొదటి కారణమునకు సంబంధించిన సూత్రము, "ప్రతి యిల్లును ఎవడైన ఒకని చేత కట్టబడును" అనే వాంగ్మూలములో మూర్తీభవించి యున్నది. ఈ లోకము దానంతట అదే స్వయంభువంగా ఉనికి లోనికి వచ్చియుండజాలదు, అలాగే ఏ మానవుడు కూడ తనంతట తానే ఉనికి లోనికి రాజాలడు. మానవుడు కేవలము అనుకోకుండా రూపొందింపబడినాడనే సిద్ధాంతమును అంగీకరించువానికి లెక్కకు మించిన సమస్యలు ఎదురవుతుంటాయి. ఊపిరి ఉన్న ఏ ప్రాణియైనను ప్రమాదవశాత్తు దాని ఉనికిని కలిగియుండుట అసాధ్యమని గణిత శాస్త్రజ్ఞుల చేత చేయబడుచున్న గణాంకాలు చూపిస్తున్నాయి. కాబట్టి, నిర్దిష్టమైన ఒక "భవననిర్మాణకుడు" మనలను మరియు ఈ విశాల విశ్వాసన్ని సృజించాడు. Cornell Universityలో పనిచేయుచుండిన Carl Sagan, ఒక ఖగోళ శాస్త్రజ్ఞుడు, అంతరిక్షమునకు ఆవల ఏమియు లేదని - మన కంటికి గోచరమగుచున్న విశ్వంలో దేవుడున్నాడనే నిదర్శనము లేదని నమ్మాడు. అనేకమైన పరిణామ సృష్టి సిద్ధాంతవాదుల వలె, ఆయన కూడ మానవతావాదియై యుండెను, ఊపిరి ఉన్న ప్రాణులన్నిటిలో మానవుడే అత్యంత జ్ఞానముగలవాడు మరియు అధిక మేధావిగలవాడని అనుకొనుచుండెను. మన సూర్యకుటుంబమునకు ఆవల నున్న జీవులు అతి గొప్ప మేధావిగలవారై యుండవచ్చునని అతని వంటి దృక్పథముగలవారు అనుకున్నారు. ఇది ఎంత వింతైన విషయం కదా! కేవలం యాదృచ్ఛికంగా వానిలో పరిణమించజాలని మానవునిలోని సంక్లిష్టతలను అతడు గమనించియుండినట్లయితే, తన చుట్టూర ఉన్న లోకము యొక్క రూపంలోనేగాక అతని సొంత మానవ దేహంలోనే వ్రాస్తుఅ దేవుని కనుగొనగలి యుండెడివాడే. సృష్టికర్తలో విశ్వసించడానికి అవసరమై యుండిన నిదర్శనం అతని చుట్టూరనే అందుబాటులో ఉండింది.

**"... మనము స్థిరముగా చేపట్టిన యెడల" (3:6)**

ఒకడు దేవుని కృపలో నుంచి పతనమైనప్పుడు, అతడు ఎన్నడును రక్షింపబడలేదని అది రుజువుచేస్తుందా? దేవుని కృపలో నుంచి పతనమైవాడు ఎన్నడును నిజముగా క్రీస్తులోనికి మారలేదనియు, గనుక వాడు రక్షింపబడుటకు అవకాశమే లేదనియు తొలి దశలోనే చెప్పడానికి, కొన్ని విలక్షణమైన విషయాలు అవసరమవుతాయి: పేతురు చెప్పుచున్నట్టు, మొట్టమొదటిగా "ఇహలోక మాలిన్యము నుంచి తప్పించుకొనివాడు" *మరలా* దానిలో చిక్కుకొనజాలడు గనుక దాని చేత "జయింపబడజాలడు" (2 పేతురు 2:20-22). "మరలా" చిక్కుబడిపోవుట అనేది ఉండదు ఎందుకనగా వాడు ఈ మాలిన్యముల నుంచి తప్పించుకొనాల్సిన పరిస్థితి ఎన్నడును ఏర్పడలేదు. 3:12లోని "విడిచిపోవునట్టి" అనే అభివ్యక్తమును ఉపయోగించడంలో అర్థముండదు. ఇటువంటి వాడు పాపమనే ఇహలోక మాలిన్యము నుంచి తప్పించుకొనినట్టు "అగుపించవచ్చు," విడిచిపోయినట్లు

"అగుపించవచ్చు" కాని "తప్పించుకొనిన తరువాత" అని పేతురు సెలవిస్తున్నాడు! నిశ్చయతలేని రక్షణ ఆశించినంత సుఖమునీయదు.

"పరిశుద్ధుల తదేక లక్ష్యసాధనం" ("ఒకసారి రక్షింపబడితే, ఎప్పటికీ రక్షింపబడినట్లే") అనే సిద్ధాంతం ఆరవ వచనంలోని షరతులతో కూడిన మాటలను అనవసరమైనవాటిగా చేయుచున్నది. సహజంగానే, "మన నూతన జన్మ అనుభవము మన రక్షణకు రుజువైయున్నదని" కొందరు ఇందుకు సమాధానమీయవచ్చు. నేను నా విద్యార్థులకు తరచుగా ఇలా చెప్పుతుంటాను, "మీ రక్షణ నిశ్చయత అనుభూతిని మీరు అనుభవించుచున్నట్లయితే, మీకు ఒక అనుభూతి ఉన్నదనుటకు నిరపేక్షమైన నిదర్శనము మీకున్నట్టే! నీకున్నదంతా అదొక్కటే!" మన రక్షణ గూర్చి ఇప్పుడు మనము నిశ్చయతగలవారమై యుండవచ్చు, కాని ఆత్మసంబంధమైన పరిపక్వతలోనికి ఎదుగునట్లు మనము కొనసాగుచుండవలెను (2 పేతురు 1:5-11). "ధైర్యమును, నిరీక్షణవలన ఉత్సాహమును తుదమట్టుకు స్థిరముగా చేపట్టిన యెడల," అప్పుడే మనము నిత్య జీవము గూర్చిన పూర్ణ వాస్తవికతను పొందుదుము (వచనము 6). ఈ మధ్యకాలంలో, మనము "నిత్యజీవమును గూర్చిన నిరీక్షణగలవారమై" యుందుము (తీతు 1:2). దేవుని వాగ్దనముల యందు గల మన విశ్వాసము మనకు రాబోవు జీవితము గూర్చిన అభయమునిచ్చును. తన పాఠకులు విడిచిపెట్టుదురేమో అని రచయిత భయపడుచుండిన నిరీక్షణ ఇదే (10:23; 6:11-12). నిరీక్షణ గూర్చిన సంపూర్ణ అభయమును పొందునట్లు మనము "తుదమట్టుకు" శ్రద్ధగలవారమై యుండవలెను.

"మనము విడిచిపోయినట్లయితే, మనము ఎన్నడును యథార్థముగా మారలేదని చెప్పడానికి అదొక రుజువవుతుంది" గూర్చిన భావనకు సంబంధించినంత వరకు, ఇటువంటి సిద్ధాంతము గూర్చి యేసునకు ఏమియు తెలిసియుండలేదని యోహాను 15:1-6 స్పష్టం చేస్తున్నాయి. ఈ వచనాలు "ద్రాక్షావల్లిలో" నిలిచియుండువాడు ఫలించనందువలన నరికివేయబడి కాల్చివేయబడుట గూర్చి చెప్పుచున్నవి. ఒకడు క్రీస్తులో లేనట్లయితే, వాడు యథార్థముగా మారనట్లయితే, నిజముగా క్రైస్తవుడు కానట్లయితే. "ద్రాక్షావల్లిలో" నిలిచియుండుట అనే అలంకారము అర్థరహితమవుతుంది. అట్లయినప్పటికిని, ఫలించని క్రైస్తవుడు నశించవవచ్చు! "స్వధర్మ భ్రష్టత్వము అసాధ్యము" అనే భావమును అంటిపెట్టుకొని యుండువాడు, "వాడు ద్రాక్షావల్లిలో నిలిచియుండినట్లు అగుపించాడంతే" అని చెప్పుకొనవలెను, దీని గూర్చి యోహాను సువార్తలోని వాక్యభాగము చెప్పడం లేదు.

కొందరు దేవుని వాగ్దానములను ఎక్కువ నొక్కివక్కాణిస్తుంటారు కాని మానవుని వైఫల్యములను పట్టించుకొనరు, సరికదా సంబంధించిన షరతులేవీ లేవన్నట్టు మాట్లాడుతుంటారు. మరొక ప్రక్క, క్రైస్తవులను వారి రక్షణలోనే కాపాడి ఉంచడానికి దైవికమైన శక్తి ఏదైనను దాదాపుగా లేదని మానవ బలహీనతలు చెప్పుచున్నంత అతి తీవ్రంగా అవి నొక్కివక్కాణింపబడుతున్నాయి. మనము "కడవరి కాలమందు బయలుపరచబడుటకు సిద్ధముగా నున్న రక్షణ మనకు కలుగునట్లు, విశ్వాసము ద్వారా దేవుని శక్తి చేత కాపాడబడుచున్నామని" పేతురు వివరించాడు (1 పేతురు 1:5). ఇట్టి విశ్వాసమును నిర్వహించుకొననట్లయితే, మనము ఇప్పుడు సహితం నిత్యజీవముపై గల మన పట్టును కోల్పోవుదుము. మనము నమ్మకముగలవవారమై, లోబడుతున్న విశ్వాసులముగా కొనసాగినట్లయితే, క్రీస్తునందు భద్రపరచబడి యుందుము. మనకు ఇప్పుడు "నిత్య

జీవము” ఉన్నదని మనకు తెలియజెప్పు వాక్యభాగములు, ఉదాహరణ యోహాను 5:24, “విశ్వసించుటకు” సంబంధించిన గ్రీకు tense (కాలము)ను ఉపయోగించుచున్నవి, ఈ కాలము (tense) వర్తమానకాలమును, కొనసాగుచున్న చర్యను సూచించుచున్నది. మన విశ్వాసము కొనసాగుచున్నంత వరకు మనము భద్రపరచబడినవారమై యుందుము. ఆయనను “వెంబడించు” (ఇది కూడ వర్తమానకాల సక్రియా నిశ్చయార్థకమై యున్నది; యోహాను 10:27, 28) గొఱ్ఱెలు, గొఱ్ఱెల కాపరి చేతిలో నుంచి అపహరింపబడని గొఱ్ఱెలై యున్నవి. మనము ఆధ్యాత్మికముగా ఎదుగుతూ, “తొట్రిల్లకుండునట్లు” 2 పేతురు 1:5–11లోని “క్రైస్తవ సద్గుణములను” మన జీవితాల్లో అదనంగా కలుపుకొనవలసినవారమై యున్నాము! దేవుని వాక్యమును నమ్మకముగా ప్రబోధించు బోధకులముగా, మానవుడు తన విశ్వాసమును మాత్రమేగాక దేవుని సహాయమును సహితం కాపాడుకొనవలసిన బాధ్యతగలవాడై యున్నాడని మనము బోధింపవలెను.

“ఒకసారి రక్షింపబడితే, మనము ఎన్నటికనీ పడిపోమని” బోధించువారు లేఖనములలో గల సామాన్య వాంగ్మూలములను సహితం నిరాకరించునట్లు చేయబడుతున్నారు. ఉదాహరణ కొందరు “కృపలో నుండి తొలగిపోయి యున్నారని” గలతీయులకు 5:4 చెప్పుతున్నది. బైబిలులోని వాక్యభాగము యొక్క సామాన్య అర్థమును ఏదైన ఒక సిద్ధాంతము ఉలంఘించిన ప్రతిసారి, అది నిజమై యుండదు! Philip Edgcumbe Hughes ఇలా రాస్తున్నాడు, “వాని జీవిత విధానమునుబట్టి ఒకని విశ్వాసపుటొప్పుకోలు వ్యతిరేకింపబడువాడు, అసలు వాడు క్రైస్తవుడై యున్నాడో లేదో పరిశీలనగా చూచుకొనడానికి తననుతానే పరీక్షించుకొనవలెనని అర్థం కాదు (2 కొరింథీయులకు 13:5).”[20] కాని వాడు ప్రస్తుతము “విశ్వాసములో” నిలుకడగా నిలిచియున్నాడో లేదో పరీక్షించుకొనవలెనని ఆయన భావిస్తున్నాడు. పౌలు తన పత్రికను వారికి వ్రాయుచుండిన సమయంలో విశ్వసించినవారికి అనగా, కొరింథులో నున్న “పరిశుద్ధులకు” వ్రాసాడు (1 కొరింథీయులకు 1:2; 2 కొరింథీయులకు 1:1). ఈ సహోదరులు క్రీస్తునందు నిలిచియుండుటకు ఎన్నడును విశ్వసించలేదని ఆయన భావించి యుండడు. అలాగైతే వారికి “పరిశుద్ధులు” అనే పవిత్రమైన బిరుదును ఆరోపించుటలో ఆయన పొరపాటు చేసాడా? వారు ఎన్నటికిని పతనముగువారు కానట్లయితే, “మీరు విశ్వాసముగలవారై యున్నారో లేదో మిమ్మును మీరే శోధించుకొని చూచుకొనుడని ...” ఆయన వారికి ఎందుకు ఆజ్ఞాపించాడు (2 కొరింథీయులకు 13:5)? “తాను నిలుచుచున్నానని తలంచుకొనువాడు పడకుండునట్లు జాగ్రత్తగా చూచుకొనవలెనని” వారు ఎందుకు హెచ్చరింపబడ్డారు (1 కొరింథీయులకు 10:12)?

**నేటి దినాల్లో పరిశుద్ధాత్మ ఎలా మాటలాడుతున్నాడు (3:7–11)**

పరిశుద్ధాత్మ తన సొంత వాక్యము ద్వారా పనిచేయునని మనము స్పష్టంగా గమనిస్తున్నాము. “పరిశుద్ధాత్మ యిట్లు చెప్పుచున్నాడు” అనే వర్తమాన కాలమును (present tense) సూచిస్తున్న మాటలు (వచనము 7), ఆయన నేడు కూడ తన వాక్యము ద్వారా మాటలాడునని చూపిస్తున్నాయి. వర్తమాన కాలము, “నేడు” అనే మందలింపునకు బలమును చేకూర్చుచున్నది.

ఒకడు సువార్తను వింటాడు, దాని చేత బహు లోతుగా ప్రభావితం చేయబడుతాడు,

అట్లయినను వాడు సువార్తకు విధేయుడగుటకు నిరాకరిస్తాడనే విషయాన్ని మనము తరచుగా గమనిస్తుంటాము. ఇటువంటి వాడు భవిష్యత్తులో సువార్త యెడల ప్రతిస్పందించడానికి బహు కష్టమవుతుంది. క్రీస్తు యొక్క పాప ప్రాయశ్చిత్త బలియాగమును మొండిగా తిరస్కరించువాడు ఒక నాడు, అది ఈ జీవితంలోనే కావచ్చు, వెనుదిరిగే ప్రసక్తే లేకపోవచ్చు (హెబ్రీయులకు 10:26). "మీ హృదయములను కఠినపరచుకొనకుడి" అని విన్నవించుకొనబడుతున్నది (వచనము 8). సువార్త ఇచ్చే మందలింపులను నిరాకరించడం ద్వారా మనము మన హృదయాలను కఠినపరచుకొందుము. దేవుని వాక్యమును ఎదిరిస్తూ, పాపములోనే జీవించునట్లు కొందరు వారి హృదయాలను బుద్ధిపూర్వకంగా కఠినపరచుకొనుచున్నట్లు అగుపిస్తుంది.

ఇచ్చట ఉల్లేఖించి పేర్కొనబడిన 95వ కీర్తన, ప్రేరేపింపబడిన ప్రకారం వ్రాయబడినదై యున్నది గనుక అది హెబ్రీయులకు నివేదింపబడినప్పుడు సహితం, అల్పవిశ్వాసులై యుండిన వారి పితరులు జీవించినట్లు వారు జీవించకూడదని చెప్పడానికి కూడా అది తీవ్రమైన ఒక హెచ్చరికగా ప్రేరేపింపబడినదై యుండింది. పరిశుద్ధాత్మ నేటి దినాల్లో కూడా వాక్యము ద్వారా మాటలాడుచున్నాడనియు, పనులు చేయుచున్నాడనియు క్రొత్త నిబంధన నిరూపిస్తుంది. లేఖనములలో లిఖింపబడిన ప్రకారం, పరిశుద్ధాత్మ సందేశమును శ్రద్ధగా ఆలకించునప్పుడు, దేవుని సందేశములలోని భావములను అర్థంచేసికొనడానికి ఒకడు వానికి అవసరమైన సహాయమునంతా పొందవచ్చు. యూదు నాయకులు స్తెఫెను సందేశమును నిర్లక్ష్యంగా నిరాకరించడం ద్వారా పరిశుద్ధాత్మను ఎదిరించారు (అపొస్తలుల కార్యములు 7:51). "సంఘములతో **ఆత్మ** చెప్పుచున్న మాట చెవిగలవాడు వినునుగాక" అంటూ ప్రకటన 2 మరియు 3 అధ్యాయాలు పాఠకులకు ఆజ్ఞాపించాయి. అది ఆ నాడు ఎంత నిజమై యుండిందో, వ్రాయబడిన లేఖనముల యెడల మనము తగు శ్రద్ధ వహించుట నేడు మన విషయంలో కూడ నిజమై యున్నది (ప్రకటన 2:7, 11, 17, 29; 3:6, 13, 22). పరిశుద్ధాత్మ నడిపింపు చేత ఇవ్వబడిన ఆదేశములు సంఘములోని ప్రతి తరమునకు అవసరమై యున్నవి. ప్రతి ఒక్క సంఘమునకు అందజేయబడిన సందేశం ఆ రోజుల్లో నెలకొల్పబడి యుండిన సంఘములన్నింటి ప్రయోజనము నిమిత్తమై, అంతేగాక ఈనాడు ప్రకటన గ్రంథంలోని ఏడు ఉత్తరములను చదివే పాఠకుల కొరకు సహితం ఉద్దేశింపబడినదై యున్నది.

బయలుపరచబడిన మరియు లిఖితపూర్వకంగా నున్న వాక్యము ద్వారా పరిశుద్ధాత్మ మాటలాడును, గనుక మనము ఆయన స్వరమును యింకను వినవచ్చు. గ్రహించవచ్చు, మరియు దానికి లోబడవచ్చు. మనము సత్యమును తెలిసికొనగోరుచున్నట్లయితే, ఇలా చేయడానికి మనకు ప్రత్యేక సహాయం అవసరం లేదు. మనము జ్ఞానముగలవారమై యుండగోరుచున్నట్లయితే, ప్రభువు చిత్తమేమిటో మనము అర్థంచేసుకుంటాము (ఎఫెసీయులకు 5:17); అది అర్థంచేసికొనడానికైన ఆజ్ఞయై యున్నది! "మీ హృదయములను కఠినపరచుకొనకుడి" అనే ఆజ్ఞ (వచనము 8) తరచుగా ఉల్లంఘింపబడుతున్నది. "బైబిల్ ఏమీ అర్థంకావడం లేదండీ!" అంటుంటారు జనాలు. లేదు, బైబిల్ చెప్పుతున్న ప్రకారం చేయడానికి వారికిష్టం లేదు, గనుక అది తెలియజెప్పెడి అర్థాన్ని అవగాహనకు తెచ్చుకోడానికి వారు ప్రయత్నించరు. వారు అర్థంచేసికొన్నది

కొంచేమే అయినా, దాని ప్రకారం కూడ చేయడానికి వారు సిద్ధంగా లేరు! అజ్ఞానము, అజ్ఞానమును కంటుంది. వినడానికి మనము నిరాకరించినప్పుడు, మనము నెమ్మదిగా యిక ఆలకించడానికి అప్పటికే ఆలస్యమయ్యిందను స్థాయికి చేరుకొను వరకు అంతకంతకు ఎక్కువ కఠిన హృదయులమవుతాము. ఆత్మసంబంధముకాని చెత్త, అప్పటికే, సత్యమునకు సంబంధించిన తాజా సువాసనను మలినము చేసింది.

**"నేడు, మీరాయన శబ్దమును వినినయెడల" (3:7-11)**

హెబ్రీ పత్రిక 3వ అధ్యాయంలో పునఃరుక్తం గావింపబడుతున్న "నేడు" అనే మాట మనము చేసే బోధలను బహుగా ప్రభావితం చేయాల్సి వున్నది. దేవుడు, "నా చిత్తమునకు లోబడటానికి మీరు రేపటిదాకా వేచియుండండి" అని ఎన్నడూ ఆజ్ఞాపించలేదు. దీని వెనువెంటనే మనము నేడే చర్య చేపట్టాల్సిన అవసరానికి గల కారణములను తెలియజెప్పుతున్నాడు: (1) ఇప్పటికే అనేకులు చాలినంత కంటే ఎక్కువ సమయమే వేచియున్నారు. (2) రేపు అనేది ఎన్నటికీ రాకపోవచ్చు. (3) కాలము గడిచిపోవు కొలది మారుమనస్సు నొంది లోబడుటకు అది ఇతోధికంగా కష్టమవుతుంది. (4) గనుక మనము ఇప్పుడే లోబడవలెనని దేవుడు ఆజ్ఞపించుచున్నాడు (2 కొరింథీయులకు 6:2). (5) కాలము గడుచుకొలది ఒకని సహజాతోద్వేగం తగ్గిపోతుంది. (6) అటు పిమ్మట విధేయత ఆశించినంత మేలైనదై యుండకపోవచ్చు. (7) లోబడుటకు 'ఇప్పుడే' అనే దానిని మించిన ఉత్తమమైన సమయం మరొకటి ఉండదు.[21]

**విశ్వాసములేని దుష్టహృదయము (3:12-15)**

దుష్టహృదయమనేది కొందరు చెప్పుచుండు విధంగా "పాపిష్ఠియైన స్వభావం" చేత కాదు, కాని అవిశ్వాసము వలన కలగుతుంది. ఎవడును తానే తెలివిమంతుడని తననుతాను ఎంచుకొనకూడదు ఎందుకనగా తద్వారా వాడు దేవుడున్నాడను నిదర్శనములను నిరాకరిస్తున్నాడు. వాని హృదయం "చెడ్డదై" యున్నందు వలన వాడు ఇలా చేస్తున్నాడు, గనుక వాడు తన హృదయాన్ని దేవుని హస్తాలకు హస్తగతం చేయనట్లయితే వాడు అంతకంతకు అధోగతి పాలవుతాడు. ఉదాహరణ ఒకడు అశ్లీల చిత్రములకు అలవాటుపడినప్పుడు, వాని దుష్ట కోరికలు పెరిగిపోవును ఒకని హృదయం సహజంగానే ఇతోధికంగా కఠినమవుతుంది. ఒకడు పతనమయ్యే ప్రక్రియ ఇలా వర్ణింపబడింది:

> పరస్పర మందలింపులతో సుస్థిరముగా బలపరచబడనప్పుడు ఒకని హృదయాంతరంగమందు సంభవించే ఆ ప్రక్రియను 12 మరియు 13వ వచనం కలిపి [12-15 వరకు కలిసి ఉన్నాయి] వర్ణిస్తున్నాయి - దానిని గమనించువానికి అది తొల్దొలుత కంటికి కనబడని ప్రక్రియయై యున్నది. మొదట, అవిశ్వాసమనే రోగ బీజం మొలకెత్తుతుంది, ఆ తరువాత దౌష్ట్యము, మరియు దేవుని ధిక్కరించు ఆలోచనలు వ్యాపించడం మొదలవుతుంది. ఇవి నెమ్మదిగా, పూర్తి గుణగణాలన్నీ మారిపోవునంత వరకు, వైఖరంతటిపై వాటి పెత్తనం చెలాయిస్తాయి ... గనుక దేవుని యెడల వాని ప్రాథమిక ప్రతిస్పందన, "లేదు" అవుతుంది. వాడు బాప్తిస్మ సమయంలో ఒప్పుకొనిన "ఔను" అనే విధేయతకు ఇప్పుడు ఏమాత్రమును తావులేదు.[22]

దీని ఫలితం "విడిచిపోవుటయై" (*aphistēmi*), యున్నది, ఇది జీవముగల దేవుని విడిపోవునట్టి బుద్ధిపూర్వకమైన ఉద్దేశ్యమై యున్నదనే ధ్వనింపునిస్తుంది. ఇది స్వధర్మ భ్రష్టత్వమునకు సంబంధించిన చర్యయై యున్నది, ఒకడు ఒకప్పుడు హత్తుకొని యుండిన దానిని ఇప్పుడు పూర్తిగా విడిచిపెట్టిన వ్యక్తిగత చర్య ఇందులో ఇమిడి యున్నది. ఇది, "యిక నేనెన్నటికినీ వెనుదిరుగననే" తాత్పర్యంతో దేవుడు మరియు క్రీస్తునకు విరోధంగా చేయబడుతున్న తిరుగుబాటై యున్నది.

జీవముగల దేవుని విడిచిపోయే అపాయంలో నున్నవారందరు తోటి విశ్వాసుల చేత అనుదినం ప్రోత్సహింపబడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది (వచనము 13–15) వాస్తవానికి ఈ ఆవశ్యకత సంఘంలో ఇదివరకటి కంటే ఇప్పుడు ఎక్కువగా ఉన్నది. లోకాశలకు లొంగుట చేత మనస్సులు మోసం చేయబడుతున్నాయి. హృదయాలు కఠినపరచబడుతున్నాయి గనుక అదివరకు అంకితభావంగలవారై యుండినవారు ఇప్పుడు యిక సంఘముగాని లేదా క్రీస్తుగాని అవసరం లేదని అనుకొనుచున్నారు. ఇవ్విధంగా ప్రభావితమైయున్నవారు సరైన సత్యములను ఇప్పుడు అసలే చూడలేకపోతున్నారు, ఎందుకంటే వారి ఆత్మ యొక్క దృష్టి సంబంధి నాడి తెగనరికివేయబడినట్లున్నది.[23] మనకు ప్రోత్సాహకరమైన సహవాసం అవసరం లేదని మనము అనుకోవచ్చు, కాని హృదయం దాని కోసం తపిస్తుంటుంది.

**అనుదినం ప్రోత్సహించుట (3:13–15)**

ఏదైన ఒక స్థానిక సంఘంతో సంబంధం లేకుండా, ఒంటరి క్రైస్తవుడై యుండగోరు వాని దృష్టికోణానికి హెబ్రీ పత్రికలో ఎటువంటి మద్దతైనను లభించదు. క్రీస్తు శరీరంలోని సాటి సభ్యులిచ్చు ప్రోత్సాహము వాడు మొదట్లో అర్థంచేసికొనేదాని కంటె ఎక్కువ సహాయకరంగా ఉంటుంది. పరిశుద్ధులతో కలిసి క్రమంగా ఆరాధించు మనము మన జీవితములపై పడే ఇతరుల ప్రభావమును యిసుమంతైనా హర్షించకపోవచ్చు. ఒంటరిగా ఎవడుండగలడు? "*శరీరముగా* ఆరాధించుటలో" గల విలువను యేసు అర్థంచేసుకున్నాడు గనుక దానిని సమకూర్చాలని సంఘానికి నియమించాడు. మనము తోటి స్నేహితులు మరియు విశ్వాసులిచ్చు క్రమప్రకారమైన మరియు నిరంతరమైన మందలింపులు లేకుండా, "పాపము వలన కలుగు భ్రమచేత కఠినపరచబడవచ్చు."

"బుద్ధిచెప్పుకొనుట," *parakaleō*, అనే మాట బలమైన ప్రోత్సాహమును సూచించుచున్నది. ఇది సైనికులలో సాహసమును పురికొల్పవలసిన అవసరమున్న సమయంలో గ్రీకు సైనికాధికారి చేత అప్పగింపబడిన కర్తవ్యం గూర్చి వర్ణనారూపకమైనదై యున్నది. సైనికులు ఈ విధంగా ప్రోత్సాహింపబడిన మీదట, వారు ఎక్కువ శౌర్యంతో యుద్ధాలు చేసారు.

"ఎటువంటి బుద్ధిమాటలు లేదా మందలింపు పలుకులు లేనందువలన తోటి సభ్యుడొకడు దారితప్పిపోతుండగా సంఘ సభ్యులు ఎంత తరచుగా చూస్తుంటారు కదా!"[24] మనము మన సహోదర సహోదరీలను అనుదినం ప్రోత్సహించవలెను. దేవునితో కలిసి, మనము ఆది నుంచే అంతమును చూడవచ్చు; మనము పొందబోవు మహిమతో పోల్చినట్లయితే, ప్రస్తుతము మనము ఎదుర్కొనే శ్రమలు ఎన్నతగినవి కావు

(2 కొరింథీయులకు 4:16-18). ఆయనను ప్రేమించువారికి "మేలు కలుగుటకై సమస్తము సమకూడి జరుగునట్లు ఆయన చేయును" (రోమీయులకు 8:28). ఈ సత్యములను మనస్సులో ఉంచుకొనడం మన అనుదిన జీవితానికి అత్యంత ప్రాముఖ్యమై యున్నది. ఈ విషయాలు మనకు తరచుగా గుర్తుచేయబడవు. కలిసి కట్టుగా ఆరాధించే కుటుంబం, విడాకులు మూలాన విచ్ఛిన్నమవడానికి గల అవకాశాలు చాలా తక్కువ. ఒక తండ్రి తన కుటుంబము సంఘముతో కలిసి ప్రభువును ఆరాధించగలుగునట్లు వారిని క్రమము తప్పక సంఘారాధనలకు తీసికొనివెళ్లునప్పుడు, వారి పిల్లలు బాలనేరస్థులుగా న్యాయస్థానాలకు తీసికొనిపోబడరు.

దేవుని వాక్య ధ్యానము లోకంలో లభించు అత్యంత గొప్పదైన సహవాసంతో కూడ, విశ్వాసం ద్వారా భారములను తేలికచేస్తుంది. మొదటి శతాబ్దమునాటి యూదు క్రైస్తవ శిష్యుడు అబ్రాహములో తోటి సహోదరులై యుండినవారితో గల సంబంధం తెగిపోయినవాడై యుండవచ్చు లేదా వారి నుంచి వెలివేయబడిన బెదిరింపులను ఎదుర్కొని యుండవచ్చు, కాని వాని మొదటి విశ్వాసము స్థానంలో చోటుచేసుకున్న విషయం, ఇట్టి చెల్లింపబడిన మూల్యమునకు సరిపడు విలువను చేకూర్చింది.

**క్రీస్తులో పాలివారు (3:13-15)**

ఆహా, "క్రీస్తులో పాలివారమై" యుండుట ఎంత గొప్ప భాగ్యం కదా! 13-15 వచనాల్లోని ఈ పదజాలము "క్రీస్తుతో కూడ," లేదా "క్రీస్తులో," లేదా "క్రీస్తు యొక్క" అని ఎలా అనువదింపబడినా, అది అంత ముఖ్యమైన సంగతి కాదు, ఎందుకనగా ప్రతి యొక్క పదం, మనము యేసుతో మాత్రమే నిత్య మహిమలో పాలుపొందువారమగుదుమని తెలియజెప్పుతున్నది. ఈ వచనం మన ప్రభువైన క్రీస్తుతో కూడ నుండు ఆత్మ సంబంధమైన ఐక్యతను సూచించుచున్నది. కొందరు సిద్ధాంతపరమైన విషయాలను అలక్ష్యముచేయునంత వరకు లేదా ఏదైన ఒక ప్రశ్నను "ప్రధానాంశముగా" చేయడానికి ప్రయత్నిస్తూ ఇతర విషయాలను "అప్రధానమైనవాటిగా" లేదా పట్టించుకోదగినంత ప్రాముఖ్యమైనవి కావని తీర్మానించుకొనుచుండునంత వరకు, మనము "క్రీస్తులో పాలివారముగా" ఎన్నడును ఐక్యతగలవారమై యుండలేము. ఈ విధమైన ఆలోచనా ధోరణి ఎక్కువగా ఆత్మగతమైనదై యుంటుంది గనుక ఒకడు తనకిష్టమైన దానినే ఎంచుకుంటూ, దేవుడు కోరుచుండు విషయాలలో వాని అభిప్రాయములకు సరిపడని వాటిని విస్మరిస్తాడు.

నిజమైన ఐక్యత కలిగియుండటానికి, మనము మొదట ఆయన నియమించిన విధానంలో - విధేయతతో కూడిన విశ్వాసము మరియు బాప్తిస్మము ద్వారా (గలతీయులకు 3:26, 27) - క్రీస్తు లోనికి ప్రవేశించాల్సి వుంటుంది. విశ్వాస సంబంధమగు ప్రాథమికమైన ఈ పునాదిని మనము అంగీకరించి దానిని హత్తుకొని యున్నట్లయితే, మనము మన రక్షకుడు మరియు క్రీస్తునందలి మన తోటి సహోదర సహోదరీలతో కూడ నుండు పూర్తి ఐక్యత కలగియుండబోతున్నామని అర్థం. మనము వెలుగులో నడిచిన యెడల, మనము ఇతరులతో "అన్యోన్య సహవాసము" గలవారమై యుందుము, అప్పుడు యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయునని భక్తుడైన యోహాను సెలవిస్తున్నాడు (1 యోహాను 1:7). సహవాసమనేది కడుగబడుటతో కూడ కలిసి కొనసాగుతున్నది

కదా! మనము మన సహవాసమును మన అధీనములో ఉంచుకుంటాము, కాని ఆయన శరీరంలోని సభ్యత్వమును దేవుడు తన అధీనంలో ఉంచుకుంటాడు. ఆయనకు మన సలహాలు అవసరం లేదు.

మనకిష్టమైన ఆజ్ఞలను ఎంపికచేసుకొను ఉన్ముఖతలు, ఇతరులకు తీర్పు తీర్చుట, మరియు దేవునికే సలహాలివ్వాలని ప్రయత్నించుట, మొదలైన విషయాలను మనము వదిలిపెట్టవలెను. మనము క్రీస్తు మరియు ఆయన సత్యమును గట్టిగా హత్తుకొవలసి యున్నది – అంతమాత్రమేగాక మనము అంతముమట్టుకు “గట్టిగా చేపట్టవలెను” (వచనము 14).

**మనము దేవునికి కోపము పుట్టించవచ్చు (3:16, 17)**

“కోపము రేపుట” (*parapikrainō*) అనే పదము “చేదైన అనుభూతులను రెచ్చగొట్టుట,” లేదా “ఉద్వేగం కలిగించుట” అనే అర్థమిస్తుంది. ఔను, నిజమే, ఆయన వాక్యము నుంచి తొలగిపోయి మన హృదయములను కఠినపరచుకొనినట్లయితే, తుట్టతుదకు మనము ప్రభువు యొక్క కృపాకనికరములను ఖాళీ చేసినవారమై, ధీర్ఘశాంతముగల మన దేవునికి ఉద్వేగం కలిగించినవారమవుతాము. ఒకడు హెబ్రీయులకు 6:4–6లో పేర్కొనబడిన సకలాశీర్వాదములను పొందుకొనిన తరువాత ఆయనను విడిచిపోయినట్లయితే, వాడు దేవుని ఆగ్రహమునకు అర్హుడే. ఇశ్రాయేలీయులు అరణ్యములో పాపము చేసినప్పుడు, వారు రాలిపోయారు మరియు సూర్యరశ్మికి వారి శవములు కుళ్లిపోయాయి. దేవుడు వారిని నలువది సంవత్సరములు కోపగించుకున్నాడు, మరియు ఆయన ఆగ్రహము సమర్థింపదగినదే. ఆయన వారిపై తన దీవెనలు కుమ్మరించాడు, ఐగుప్తులో నుంచి వారిని “గ్రద్ద రెక్కల మీద” వెలుపలికి తీసికొనివచ్చాడు (నిర్గమకాండము 19:4). ఆయన వారికి తండ్రియై యుండెను, వారికి ఆహారముగా మన్నాను కురిపించాడు, మాంసముగా పూరేళ్లనిచ్చాడు, త్రాగడానికి బండలో నుండినీళ్లను ఉబుకజేసాడు, ఆయన యందలి గొప్ప విశ్వాసియైనవాని నాయకత్వము వహించాడు. ప్రజలు ఆయనను తృణీకరించినప్పుడు దేవుడు కోపగించకుండా ఎలా ఉంటాడు? ఆయన వారి యెడల నలువది సంవత్సరములు నిజముగా ఆగ్రహముచెందినవాడై యుండెను! గనుక మనలను మనము పరీక్షించుకుందాము, మనము దేవునికి కోపము పుట్టించుచున్నామని తెలిసికొన్నట్లయితే త్వరగా దానిని మానివేద్దాము, మనము మార్పునొందుదాము.

**అవిధేయుల అవిశ్వాసము (3:18, 19)**

దేవుని యెడల వారి అవిధేయతను ప్రదర్శించుచునే యుండినవారిపై దేవుడు ఆగ్రహము చెందాడు. ఇశ్రాయేలీయులు తమ ప్రయాణాన్ని ఎంతో ఉత్సాహంతో మొదలుపెట్టారు, కాని ఎప్పుడు చూచినా అదే పదార్థం ఆహారమై యుండుట, ఐగుప్తీయులు వారి యెడల చూపిన భయంకరమైన అఘాయిత్యాలను మర్చిపోవుటకును, దానికి బదులుగా వారి కి గతంలో కడుపరునిండా ఆహారం ఎంత చక్కగా సమకూర్చబడిందో అనే విషయం గూర్చి ఆలోచించకుండుటకును అది కారణమయ్యింది (సంఖ్యాకాండము 11:5). దేవుని జనులు, వారు తమ పూర్వపు బానిసత్వమును ఏవగించుకున్న దాని కంటె ఎక్కువ, వంటలో పరిమళం కోసం ఉపయోగింపబడే వెల్లుల్లి వంటి సుఖసౌకర్యాలు కోల్పోయారు.

మనము మన పాపముల విషయంలో, మార్పును ఎదుర్కొనడానికి ఆశపడకుండునంత ఎక్కువ ఉదాసీనులము కావచ్చు. బహుశా మన చుట్టూర ఉన్నవారు మనము ప్రభువు ఆజ్ఞకు విధేయులమై మారుమనస్సునొందు విషయంలో మనకు కష్టాలు కలిగించవచ్చు. అవిధేయతను ప్రోత్సాహించునది అది ఏదైనను దానిని ఎదుర్కొనవలసిందే, దానిని జయించాల్సిందే, లేదంటే దేవుని ఉగ్రత మన మీదికి వస్తుంది.

విధేయత అనేది హెబ్రీ పత్రికలోని కీలకమైన ఆలోచనయై యున్నది. అంత్య దినాన ఎదురయ్యే ఆగ్రహము “సువార్తకు లోబడనివారిపై” ఉంటుందనే విషయాన్ని మరొకసారి గుర్తుకు తెచ్చుకొనండి (2 థెస్సలొనీకయులకు 1:6–10). రక్షణ, విధేయులకు మాత్రమే అనుగ్రహింపబడుతుంది (హెబ్రీయులకు 5:8, 9). అవిశ్వాసము మరియు అవిధేయత హెబ్రీ పత్రికలో సమానంగా పరిగణింపబడినవి, ఈ విషయం యోహాను 3:36. లో ఉదాహరించి పేర్కొనబడినట్లుగానే, హెబ్రీయులకు 3:18, 19 వచనాల్లో కూడ ఉదహరింపబడింది. విశ్వాసము మరియు విధేయత తరచుగా క్రొత్త నిబంధనలో పర్యాయ పదములుగా ప్రయోగింపబడుతుంటాయి. రక్షణ కోసం విశ్వాసనీయత ఆవశ్యకమై యున్నది; “షరతులులేని నిత్య భద్రత” అనే ఆలోచనయే లేఖనములకు అన్య భావనయై యున్నది.

---

సూచనలు

[1]మోషే మరియు యేసు గూర్చి పోలికలు మరియు తారతమ్యములతో కూడిన ఒక పొడుగాటి జాబితా James Burton Coffman, *Commentary on Hebrews* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1971), 67–69 లో ఇవ్వబడి యున్నది. [2]ఆలస్యంగా వెలుగులోనికి వచ్చిన చేతి రాత ప్రతులలోని 1 థెస్సలొనీకయులకు 5:27లో “పరిశుద్ధులైన సహోదరులకందరికిని” అని వ్రాయబడి యున్నది. ఈ మాట KJV మరియు NKJVలో ఉన్నది, కాని “పరిశుద్ధులైన” అనే మాట ASV, NASB, NIV, మరియు RSVలలో లేదు ఎందుకనగా తరువాతి ఉత్తమమైన చేతిరాత ప్రతులలో ఈ మాట లేదు. [3]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature*, 3d ed., rev. and ed. Frederick William Danker (Chicago: University of Chicago Press, 2000), 122. [4]Philip Edgcumbe Hughes, *A Commentary on the Epistle to the Hebrews* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 127. [5]James Thompson, *The Letter to the Hebrews*, The Living Word Commentary (Austin, Tex.: R. B. Sweet Co., 1971), 49. [6]“దాసుడు” అనే మాటకు సంబంధించిన నిర్దిష్టమైన గ్రీకు పదము క్రొత్త నిబంధనలో ఇచ్చట మాత్రమే ప్రయోగింపబడింది, కాని రాశిలో ఈ మాట తరచుగా అగుపిస్తుంది. ఈ కారనంగా, ఈ పదము ఒకని పైఅధికారి కంటె తక్కువైన వానిని సూచించుచున్నదను అంతర్భావము గలదై యున్నది. [7]Brooke Foss Westcott, *The Epistle to the Hebrews: The Greek Text with Notes and Essays* (London: Macmillan & Co., 1889; reprint, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1973), 78. [8]Hughes, 139. [9]Thompson, 54. [10]Thomas Hewitt, *The Epistle to the Hebrews: An Introduction and Commentary*, The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1960), 82.

[11]Raymond Brown, *The Message of Hebrews: Christ Above All*, The Bible Speaks Today (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1982), 84. [12]Thompson, 55. [13]Donald Guthrie, *The Letter to the Hebrews: An Introduction and Commentary*, The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1983), 109. [14]Thompson, 55–56. [15]Merrill C. Tenney, *New Testament Survey* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1961), 361. [16]Simon J. Kistemaker, *Exposition of the Epistle to the Hebrews*, New Testament Commentary (Grand Rapids, Mich.: Baker Book House, 1984), 97. [17]Albert Barnes, *Notes on the New Testament: Hebrews to Jude* (London: Blackie & Son, 1884–85; reprint, Grand Rap-

ids, Mich.: Baker Book House, 1985), 90. [18]Guthrie, 110. [19]NASB, ASV, ISV, మరియు NRSVలో సంబంధిత పదజాల సముదాయము ఒకే విధంగా ఉన్నది ఛీఎలో "విశ్వసించును" మరియు "తృణీకరించును" అని ఉన్నది. [20]Hughes, 139.

[21]Coffman, 70. [22]Gerald F. Hawthorne, "Hebrews," in *The New International Bible Commentary*, ed. F. F. Bruce, H. L. Ellison, and G. C. D. Howley (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1986), 1511–12; Hawthorne's comment was based on Johannes Schneider, *The Letter to the Hebrews* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1957), 31–32. [23]Gareth L. Reese, *A Critical and Exegetical Commentary on the Epistle to the Hebrews* (Moberly, Mo.: Scripture Exposition Books, 1992), 49. [24]Barnes, 85.